www.suryaa.com

వైయస్సార్ కడప జిల్లా / అన్నమయ్య జిల్లా

సోమవారం 30 డిసెంబర్ 2024 : పేజీలు 8

# వ్యర్థాలతో నిండిన జాతీయ రహదారి



నందలూరు మేజర్ న్యూస్: కడప రేణిగుంట 716 నెంబర్ గల జాతీయ రహదారి నందలూరు మండలంలో రహదారి వెంబడి జంతువుల కళేభరాలు, కుళ్ళిన పండ్లు, కూరగాయలుతో రహదారి వెంబడే దర్శనమిస్తాయి. ఈ వ్యర్థాలు అక్కడ వేయడం ద్వారా జాతీయ రహదారిపై ప్రయాణం చేసే ద్విచక్ర వాహనదారులు ఆ దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్నారు. మండలంలోనీ మాంసాహారం దుకాణదారులు కూరగాయల దుకాణదారులు మరియు చిన్న తరహా వ్యాపారస్తులు ఇదివరకు అక్కడ చెత్తా, చెదారాలు వేయకూడదని మండల స్థాయి అధికారులు చెప్పి నప్పటికీ కొద్దిరోజులు పాటించిన తర్వాత మామూలుగా అయిపోయింది. అక్కడ వేసిన వ్యర్థాలు వారంలో కురిసిన వర్షాలకు కుళ్ళి విపరీతమైన దుర్వాసన వస్తుందని దీనిపై సంబంధించిన అధికారులు స్పందించి తగు చర్యలు తీసు కోవాలని వాహనదారులు, పాదాచారులు కోరుకుంటున్నారు.

## జగన్ అవినీతి వల్లే

# విద్యుత్ భారాలు

## రాష్ట్ర రవాణా శాఖా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

**2014 నుంచి 2019 వరకు టీడీపీ విద్యుత్ చార్జీలు పెంచలేదు**

**వైసీపీ ధర్నాలకు ప్రజల్లోనూ పార్టీలోనూ స్పందన నిల్**

**పార్టి ఉనికి కోసమే వైసీపీ డ్రామాలు**

**జగన్ అనాలోచిత నిర్ణయాల వల్ల నేడు వ్యవస్థలు అస్తవ్యస్తం**

**నాశనమైన విద్యుత్ వ్యవస్థను సరిదిద్దుతున్న సీఎం చంద్రబాబు**



రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్: జగన్ అవినీతి వల్లే విద్యుత్ భారాలు రూ.1,29,000 కోట్లు పెరిగాయని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. 2014 నుంచి 2019 వరకు తెలుగుదేశం ప్రభుత్వం ఒక్క రూపాయి కరెంట్ చార్జీలు పెంచలేదని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఇంత వరకూ విద్యుత్ చార్జీలను పెంచలేదన్నారు. జగన్మోహన్ రెడ్డి అధికారంలో ఉన్నప్పుడు చేసిన పాపాల కారణంగా విద్యుత్ చార్జీలు పెరిగాయన్నారు. 22.5 మిలియన్ యూనిట్ల కొరత ఉన్న రాష్ట్రాన్ని 2019 నాటికి మిగులు విద్యుత్ రాష్ట్రంగా తీర్చిదిద్ది వైసీపీ ప్రభుత్వానికి నాటి టీడీపీ ప్రభుత్వం అప్పగించిందన్నారు. కానీ 2019 నుంచి 2024 వరకు అధికారంలో ఉన్న జగన్ సర్కార్ ప్రజలపై రూ.35 వేల కోట్ల విద్యుత్ భారాన్ని మోపడమే కాకుండా రూ.1.20 లక్షల కోట్ల నష్టాన్ని విద్యుత్ శాఖలో తెచ్చి పెట్టారన్నారు. గుట్టుచప్పుడు కాకుండా డిస్కంల ద్వారా ప్రజలపై భారం వేయాలని ఈఆర్సీకి ప్రతిపాదనలు పంపారన్నారు. సాధారణంగా ఈఆర్సీకి పంపిన 90 రోజుల్లోపు ట్రూప్ అప్ చార్జీలు ఆమోదం పొందాలన్నారు. కానీ 2024 మే వరకు కూడా ట్రూప్ అప్ చార్జీలను వాయిదా వేస్తూ వచ్చారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఈఆర్సీ నుంచి ఆమోదం పొందిన ట్రూప్అప్ చార్జీలు నేడు ప్రజలపై భారంగా పడుతున్నాయని వివరించారు. ప్రతీ ఏటా విద్యుత్ వినియోగం సగటున 6 శాతం పెరుగుతుందని, పెరుగుతున్న డిమాండ్‌కు తగ్గట్లు ఉత్పత్తిని కూడా పెంచాల్సి ఉంటుందని వివరించారు. దీనిని దృష్టిలో పెట్టుకుని తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడే వీటీపీఎస్, కృష్ణపట్నం జెన్కోప్లాంట్ల సామర్థ్యాన్ని విస్తరించామన్నారు. కానీ జగన్ మోహన్ రెడ్డి వాటిని పూర్తి చేయలేకపోయారన్నారు. అంతేకాకుండా జగన్ రెడ్డి చేసిన పొరపాటు కారణంగా 8వేల మెగావాట్ల వరకు విద్యుత్‌ను ఏపీ కోల్పోవాల్సి వచ్చిందన్నారు. ఆ 8వేల మెగావాట్ల 4లో

# వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నుంచి 27 కుటుంబాలు టిడిపికి చేరికలు

**వేముల మండల పరిశీలకులు**

**మారెడ్డి జోగిరెడ్డి పార్టీ జెండా కప్పి ఆహ్వానం**



వేముల, మేజర్‌న్యూస్: పులివెందుల నియోజకవర్గం వేముల మండలంలోని వేల్పుల పంచాయతీలోని బెస్తవారిపల్లి గ్రామంలో టిడిపి నాయకుడు రంగారెడ్డి ఆధ్వర్యంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నుంచి 27 కుటుంబాలు(సంపతి అశోక్ కుమార్,పట్టపాటి ఆంజనేయ, వల్లూరు గంగాధర,పీట్ల రామాంజనేయులు, అద్దాల మరి గంగరాజు, సిద్ధం రెడ్డి భాస్కర్ రెడ్డి, సిద్ధం రెడ్డి ఆనంద్ రెడ్డి,సిద్ధం రెడ్డి గంగిరెడ్డి,కంచర్ల నాగేశ్వరమ్మ,చిలకల అమీర్ భాష, పందిపోటు వీరాంజనేయులు,పందిపోటు వెంకటేష్,వల్లెపు అంకమ్మ,మేకల రామచంద్ర,గాండ్లపెంట దస్తగిరి,అలిదినే నారాయణ,ఆలిదినే లక్ష్మీనారాయణ,వల్లూరు ప్రీతి,సిద్ధం రెడ్డి పవన్ కుమార్ రెడ్డి, బాల కళ్యాణి,చామలూరు గంగాదేవి, గాండ్ల పెంట పిరాంబి, బెల్లంకొండ హుస్సేనమ్మ, బాడెళ్ళ మనోజ్, సిద్ధం రెడ్డి నీరజ, మూలి మల్లికార్జునరెడ్డి, షేక్ మౌలాలి, బూచుపల్లి ప్రతాపరెడ్డి)టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పార్థసారధి రెడ్డి,తుంగభద్ర హై లెవెల్ కెనాల్ చైర్మన్ మారెడ్డి జోగి రెడ్డి, పేర్ల శేషా రెడ్డి లు టిడిపి కండువాలు కప్పి తెలుగుదేశం పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలు చేరిన వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో గడిచిన ఆరు నెలల్లోనే రాష్ట్ర అభివృద్ధికి చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను, రాష్ట్ర ప్రజల సంక్షేమం పట్ల చంద్రబాబు నాయుడు చూపుతున్న చొరవను చూసి నేడు తెలుగుదేశం పార్టీలో చేరుతున్నామని అన్నారు.

## అయ్యా...కమిషనర్ గారు.. బహిరంగ ప్రదేశంలో

# జంతువధను నివారించలేరా.!

**వ్యాపార లబ్ధి కోసం బహిరంగంగా జంతువులను వధిస్తున్న షాప్ యజమానులు.**

**వధించిన జంతువుల రక్తం వల్ల దుర్వాసన. - అటువైపు వెళ్లాలన్న భయానికి గురవుతున్న స్థానికులు.**

**చూసీచూడనట్టు వ్యవహరిస్తున్న అధికారులు.**



బద్వేల్, మేజర్‌న్యూస్ : బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని నెల్లూరు రోడ్డులో నూతనముగా ఏర్పాటు చేసిన మాంసపు దుకాణం యజమాని తన వ్యాపార లబ్ధి కోసం ఏకంగా ప్రధాన రహదారి సమీపంలో బహిరంగంగా జంతువులను వధిస్తున్న దృశ్యం చూపురాలను భయభ్రాంతులకు గురి చేసే విధంగా దృశ్యాలు కనిపిస్తున్నాయి. వినియోగదారుల ఆకర్షించేందుకు మూగజీవాలను వారి ముందే జంతువులను కసాయివారు ఏ దాడి చేస్తారు అదే విధంగా ప్రాణముతో ఉన్న మూగజీవాల గొంతును కత్తితో కోయడంతో అవి తమ ప్రాణాలను కోల్పోయే ముందు రక్తం చిందిస్తూ విలవిలలాడుతూ ప్రాణం విడుస్తున్న దృశ్యాలును ప్రధాన రహదారి వెంబడి వెళుతున్న ప్రజలకి ఇంత దారుణంగా వధించడం చాలా బాధాకరమని అధికారుల అండదండలతోనే ఇలా బహిరంగ ప్రదేశాలలో మూగజీవాలను వధించడం చాలా దుర్మార్గమైన చర్య అని పలువురు ప్రజలు విమర్శిస్తున్నారు. అంతేకాకుండా ప్రాణం విడిచిన మూగజీవాలకు సంబంధించిన మాంసంకృతుల కోసం దానిలోని వ్యర్థాలను బహిరంగంగా తొలగించడం ఎంత కిరాతమైన దృశ్యాలని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజల ముందే కాకుండా తొలగించిన వ్యర్థాలు ఆ ప్రదేశంలోని పెట్టడంతో బహిరంగంగా వినియోగదారులకు కనిపించే దానికోసం మూగజీవాల మాంసకృతులను వేలాడదీయడం వల్ల ప్రధాన రహదారి వెంబడి వాహనాలు ప్రయాణిస్తూ ఉండడంతో వాటిపై దుమ్ము ధూళి పడి ప్రజలు అనారోగ్యాల బారిన పడకుండా అధికారులు చూడాలని ప్రజల కోరుతున్నారు. ఇంత బహిరంగంగా మూగజీవాలను 2లో

# కుటుంబమంతా తనువుచాలించడం బాధాకరం

### రైతన్నను ఆదుకునే వారే లేరా

### పులివెందుల నియోజకవర్గ ఇన్చార్జ్



పులివెందుల, మేజర్‌న్యూస్: సింహాద్రి పురం మండలం దిద్దెకుంట గ్రామంలో ఓ రైతు కుటుంబం అంతా ఒకేసారి తను చాలించడం బాధాకరమని కాంగ్రెస్ పార్టీ పులివెందుల నియోజకవర్గ ఇన్చార్జ్ ధ్రువ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ దిద్దెకుంట గ్రామంలో నాగేంద్ర అను రైతు అప్పుల బాధ తాళలేక కుటుంబ సభ్యులందరు ఆత్మహత్యకు పాల్పడడం బాధిస్తోందన్నారు. కలసి రాని కాలంలో వ్యవసాయం కోసం అప్పులు చేసి అప్పులు తీర్చే మార్గం లేక కుటుంబమంతా బలవన్మరణానికి పాల్పడటం హృదయ విధారకరమన్నారు. బ్యాంకర్లు విజయమల్యా లాంటివారికి కోట్లు కోట్లు అప్పులు ఇస్తారు. ప్రజలకు అన్నం పెట్టే రైతన్నకు పొలం దున్నుకునేందుకు అప్పు అడిగితే నీవు ఎలా అప్పు కడతావని అడుగుతారే తప్ప బ్యాంకులు అప్పులు ఇచ్చిన పాపాన పోలేదన్నారు.అలాగే నాగేంద్ర లాంటి రైతులు మరెవ్వరు కూడా క్షణికావేశంతో ఆత్మహత్య చేసుకోవద్దని ఆయన మనవిచేశారు.

# గ్రామీణ ప్రాంత పిల్లలను అక్షరాస్యత వైపు నడిపించడమే బాలబాట ధ్యేయం : డిప్యూటీ డైరెక్టర్ జి సుబ్బారావు

కలసపాడు, మేజర్‌న్యూస్: కలసపాడు లోని ఆర్.సి.యం చర్చి ఆవరణలో రీజినల్ కోఆర్డినేట ర్ ఓసూరి రాజు అధ్యక్షన ఆదివారం కార్డ్స్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో బాలబాట డి వో లకు కార్డ్స్ సంస్థ లో డి వోలు చేస్తున్న సేవలు ఎంతో గ్రామీణ ప్రాంతాలలోని నిరుపేర విద్యార్థులకు వారిని గుర్తించి ఎంతో ప్రయాసలతో బాలబాట ఆశయాలను కడప జిల్లాలో కొన్ని వేల మంది బాలబాట విద్యార్థులను గురుకుల పాఠశాల లో నేర్పించి బాసటగా నిలిచిన డివోలు కృషి అభినందనీయమని కార్డ్ సంస్థ పల్నాడు జిల్లా డిప్యూటీ డైరెక్టర్ గణికపూడి సుబ్బారావు పేర్కొన్నారు ఈ సందర్భంగా కలసపాడు మండల పరిధిలోని గ్రామాలలో పని చేస్తున్న బాల బాట అభివృద్ధి కార్యకర్తల కు నూతన వస్త్రాలు బహూకరించే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి ఒద్దెపోగు సత్యం పాల్గొన్నారు. వారి చేతుల మీదుగా బాలబాట డెవలప్మెంట్ ఆర్గనైజర్లకు బట్టలు పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ దళిత వేదిక రాష్ట్ర సంక్షేమ కార్యదర్శి ఒద్దెపోగు యోహాను మాట్లాడుతూ జిల్లాలో బాలబాట కార్యక్రమాలు పేదలకు ఉపయోగకరంగా ఉన్నాయని ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్న బాలబాట డైరెక్టర్ కీర్తిశేషులు రంజన్ బాబుచేసిన కృషి మరువలేనిదని నిరంతరం మా జిల్లాలో మరచిపోలేని మంచి వ్యక్తిగా ఉన్నాయని కార్డ్స్ స్వచ్ఛంద సేవా సంస్థ గ్రామీణ ప్రాంతాలలో ఉన్నటువంటి నిరుపేద వర్గాల పిల్లలను అక్షరాస్యత వైపు నడిపిస్తుందని, ఈ బాల బాటల ద్వారా కొన్ని




వేలమంది విద్యార్థులు గురుకుల పాఠశాలలో చేరి తమ భవిష్యత్తుకు బాట వేసుకున్నారని వారన్నారు. కార్యక్రమంలో విద్య ఆర్థిక సామాజిక అభివృద్ధే ధ్యే యంగా కార్డ్స్ లో పనిచేస్తుందని, బాల బాట సేవలను గ్రామీణ ప్రాంతాలు ప్రజలుసద్వినియోగం చేసుకోవాలన్నారు. టిడిపి మండల యువ నాయకుడు జంపారపు సుధాకర్ తెలిపారు ఈ కార్యక్రమంలో రీజినల్ కోనేటర్ ఓసూరి రాజు కలసపాడు కాశినాయన బాల బాట డెవలప్మెంట్ ఆర్గనైజర్లు పాల్గొన్నారు.

# ప్రపంచ తెలుగు రచయితల 6వ మహాసభలలో పులివెందుల రచయితలు



పులివెందుల, మేజర్‌న్యూస్ : విజయవాడలో నిర్వహిస్తున్న ప్రపంచ తెలుగు ఆరవ రచయితల మహాసభలో పులివెందుల ప్రాంత రచయితలు పలువురు పాల్గొన్నారు. పులివెందులకు చెందిన మరక సూర్యనారాయణ రెడ్డి, నక్కలపల్లె కొండారెడ్డి, బలపనూరు రాజేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. మాజీ రాజ్యసభ సభ్యులు డాక్టర్ తులసి రెడ్డి ప్రపంచ మహాసభల్లో పాల్గొని తెలుగు భాష గురించి గొప్పగా చాటిచెప్పారు.

# ప్రగతి పథంలో తొండూరు హైస్కూల్

### 62వ వార్షికోత్సవ సంబరం

తొండూరు, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని తొండూరు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ప్రగతి పథంలో పరుగులు పెడుతోంది. ఆరేళ్ల క్రితం 200 లోపు ఉన్న విద్యార్థుల సంఖ్య ప్రస్తుతం 365 కు చేరింది . ప్రతి సంవత్సరం ఈ పాఠనాల పదవతరగతిలో చక్కటి ఫలితాలను సాధిస్తోంది. గత రెండు విద్య సంవత్సరాలలో ఈ పాఠశాల విద్యార్థులు ఎన్-వైష్ణవి 575 . ఎస్.గౌతమ్ 577 మార్కులతో మండల స్థాయిలో ప్రథమస్థానంలో నిలిచారు. ప్రస్తుత విద్యాసంవత్సరంలో పదవతరగతిలో 57 మంది విద్యార్థులున్నారు. జూలై 1 వ తేదీనుండే ఈ పాఠశాలలో ఉదయం, సాయంకాలం పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక అధ్యయనా తరగతులు నిర్వహిస్తున్నారు. పోటీ పరీక్షా రంగం లోనూ ఈ పాఠశాల తన ప్రత్యేకతను చాటుకుంటోంది. ప్రతి సంవత్సరం ఎనిమిదవ తరగతి విద్యార్థులకు జరిగే ఉపకార వేతనాల పరీక్ష, ఎన్. ఎమ్. ఎమ్. ఎస్ లో ఈ పాఠనాల చిన్నారులు సత్తా చాటుతుంటారు. గత సంవత్సరం ఏడుగురు విద్యార్థులు ఎంపికయ్యారు. ఇది నియోజక వర్గ స్థాయిలో మొదటిస్థానం, జిల్లాస్థాయిలో నాలుగోస్థానం. పాఠనాలకు అదనపు వనరులు సమకూర్చుకోవడంలో ఈ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సిబ్బంది ప్రత్యేక చొరవ చూపుతుంటారు. ఈ పాఠశాలలో జరిగినన్ని పూర్వవిద్యార్థుల సమ్మేళ నాలు జిల్లాలో మరి ఎక్కడ ఇటీవల జరగలేదనడంలో అతిశయోక్తి లేదు. పూర్వవిద్యా ర్థుల నుంచి, దాతల నుంచి పాఠశాలకు శుద్ధి నీటి జల ప్లాంటు పదవతరగతి



విద్యాయులకు స్టడీ చెయిర్స్ స్టడీ మెటీరియల్. 50000 విలువైన స్పీకర్ సిస్టమ్, ఆటల పరికరాలు, మహాముఖద్వారం, ప్రొజెక్టర్లు ప్రింటర్, కంప్యూటర్ల వంటి అనేక అదనపు హంగులు సమకూరాయి. ఈ నేపథ్యంలో పాఠశాల డిసెంబర్ 31 న 62వ వార్షికోత్సవ సంబరాలను జరుపుకుంటోంది. పాఠశాల పూర్వ విద్యార్థులను, ఉపాధ్యాయలను, దాతలను, విద్యార్థుల తల్లిదండ్రులను ఈ సంబరాలకు ఆహ్వానించారు. పాఠశాల పూర్వ చరితను తెల్సుకొని, గతవిజయాల భక్తితో మరింత శక్తివంతంగా ముందుకు వెళ్లడానికి ఇలాంటి వార్షికోత్సవాలు ఉపకరిస్తాయని ప్రధానోపాధ్యాయులు కె.వి. సుబ్బారెడ్డి అన్నారు.

# హామీలు అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం విఫలం

### యువనేత ఆదిత్య రెడ్డి



పోరుమామిళ్ల మేజర్ న్యూస్ : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ డిసీ గోవింద రెడ్డి కుమారుడు బద్వేల్ నియోజకవర్గ యువ నాయకులు దేవసాని ఆదిత్యరెడ్డి పోరుమామిళ్ల పట్టణంలోని ఆప్కాస్ మాజీ డైరెక్టర్ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి ఇంట్లో మండల నాయకులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నదని యువనాయకుడు ఆదిత్యరెడ్డి తెలిపారు .అలాగే మండలంలోని సమస్యలను నాయకుల ద్వారా అడిగి తెలుసుకుని వాటి సమస్యలను త్వరగా పరిష్కరించేలా ముందు వెళ్దామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీలు సి.భాష, రాజశేఖర్, జడ్పిటిసి ముత్యాల ప్రసాద్, జిల్లా ప్రచార విభాగ అధ్యక్షులు రాజీవ్ బాషా, మాజీ ఉప సర్పంచ్ రాళ్లపల్లి నరసింహులు, వార్డు నెంబర్ తులసి సురేష్, ప్రసాద్, బాలుడు, జిల్లా విద్యార్థి విభాగం ఉపాధ్యక్షులు సాయి నారాయణ రెడ్డి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అభి ట్రస్ట్ ఆధ్వర్యంలో అంత్యక్రియలు

### నాగేంద్ర అభి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ ఎన్.విజయ బాబు

కమలాపురం, మేజర్‌న్యూస్: అభి ట్రస్ట్ ఆధ్వర్యంలో వృద్ధుడికి అంత్యక్రియలు ఎర్రగుంట్ల మండలం,తిప్పలూరుగ్రామంలో ఎద్దుల పెద్ద శేషమ్మ వృద్ధాశ్రమంలో గత ఎనిమిది నెలల నుంచి అనాధ ఆశ్రమంలో ఉంటూ జీవనం కొనసాగిస్తూ ఉండేవాడు. ఈ వృద్ధుడు యాదన్న (70) హైదరాబాద్ చెందినవ్యక్తి శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయాన్ని ఆశ్రమం నిర్వాహకుడు నాగేంద్ర అభి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కు డాక్టర్ ఎన్ విజయ బాబుకు విషయం తెలుపగా అక్కడికి వెళ్లి సాంప్రదాయ పద్ధతిలో అంతక్రియలు నిర్వహించారు. ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ ఎన్ విజయ్ బాబు, నాగేంద్ర ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనాధలను అభాగ్యులను ఆదరించడం అన్నం పెట్టడం మరియు అంత్యక్రియలు చేయటం మహా పుణ్యకార్యం అన్నారు, అలాగే ఎవరు లేకుండా మరణించిన వారికి మేమున్నామంటూ అనాధగా కాకుండా సంప్రదాయపద్ధంగా అంత్యక్రియలు నిర్వహిస్తున్నామని అన్నారు, ఎన్ని కష్టాలొచ్చినా ఎదుర్కొంటూ మానవత్వం కలిగిన మాకు దైవానుగ్రహంతోనే కార్యక్రమాలన్నీ ట్రస్ట్ ద్వారా చేస్తున్నామని తెలిపారు, ఈ కార్యక్రమంలో సురేంద్ర , దిలీప్ ట్రస్ట్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు..



# కొండూరు శరత్‌కుమార్‌రాజుకు ఎక్సలెంట్ వాకర్స్ ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ అవార్డు




రాజంపేట, మేజర్ న్యూస్ పశ్చిమగోదావరి జిల్లా ఏలూరు నందు వాకర్స్ ఇంటర్నేషనల్ 33వ కన్వెన్షన్ శనివారం స్థానిక శ్రీ కన్వెన్షన్ సెంటర్ నందు జరిగింది. ఈ కన్వెన్షన్‌కు దేశంలోని వివిధ రాష్ట్రాలకు సంబం ధించిన ప్రతినిధులు పాల్గొన్నారు. రాజంపేట వాకర్స్ అసోసియేషన్ నుండి వాకర్స్ ఇంటర్నేషనల్‌లో ఒకేరోజు 108 మంది మహాత్మాగాంధీ ఫెలోషిప్ సభ్యత్వాలు చేసి వాకర్స్ ఇంటర్నేషనల్ చరిత్రలోనే ఒక మధురాతి ఘట్టమని వక్తలు కొనియాడారు. ఈ సందర్భంగా వాకర్స్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ మురళి మోహన్‌రావు మాట్లాడుతూ రాజంపేట వాకర్స్ అసోసియేషన్ వారు ఒకే రోజు ఇంతమంది సభ్యత్వాలను చేర్పించడంలో ప్రత్యేక చొరవ తీసుకున్న కొండూరు శరత్ కుమార్ రాజుని ప్రత్యేకంగాఅభినందించారు. వాకర్స్ కోసం కొన్ని లక్షల రూపాయలు ఖర్చు చేసి రాజంపేట క్రీడా మైదానాన్ని సర్వాంగ సుందరంగా తీర్చి దిద్దడంతో పాటు, ఎన్నో మెడికల్ క్యాంపులు, పలు సామా జిక కార్య క్రమా లు నిర్వహించిన రాజంపేట వాకర్స్ అసోసియేషన్ సభ్యులను, కొండూ రు శరత్‌కుమార్‌రాజును ప్రత్యేకంగా అభినందించారు. అందుకు ప్రతిఫలంగా వాకర్స్ ఇంటర్నేషనల్ తరపున ఎక్సలెంట్ వైస్ ప్రెసిడెంట్ అవార్డు ను శరత్ కుమార్‌రాజుకు అందజేశారు.ఈ సందర్భంగా పలు రాష్ట్రాల నుంచి వచ్చిన ప్రత్యేక ప్రతినిధులు, గవర్నర్ అభినందించారు. కార్యక్రమంలోఎలక్ట్ ఇంటర్నేష నల్ ప్రెసిడెంట్ డాక్టర్ రవిరాజు, మాజీ వైస్ ప్రెసిడెంట్ కోనేటి రవిరాజు, ఎలక్ట్ గవర్నర్ మాధవ నాయుడు,రాజంపేట వాకర్స్ అసోసి యేషన్ నుండి కొండూరు సుబ్బరామరాజు అమ్మినేని వెంకటయ్య, కోనేటి రవి రాజు, డాక్టర్ పెంచలయ్య, శివశంకర్ నాయుడు, దగ్గుపాటి రవి, జయచంద్ర రాజు, సుబ్బరాజు, టెక్స్ మోమల్లి, హరి, ప్రభాకర్ రాజు, సంగరాజు రవిరాజు, కొమ్మి రామచంద్ర, కె.యమ్.యల్.నరసింహ పాల్గొన్నారు.

# వృద్ధ మహిళకు న్యాయం చేయాలి

## - సీనియర్ సిటిజన్ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో తీర్మానం



మదనపల్లె,మేజర్ న్యూస్ : గుంటూరులోని పెన్షనర్స్ అసోసియే షన్ భవనం నందు ఎపి సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోషియేషన్ సమావేశం రాష్ట్ర అధ్యక్షులు నారాయణ మూర్తి,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ చంద్రరావు, రాష్ట్ర కోశాధికారి మదన్ మోహన్ రెడ్డి,గౌరవ అధ్యక్షులు పరమేశ్వర రెడ్డి,ఉమా మహేశ్వర్,సాగర్,జిల్లా అధ్యక్షులు కైలాసనాథల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. శనివారం జరిగిన సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు ముని గోపాలకృష్ణ మాట్లాడుతూ మదనపల్లిలో మనోరమ అనే మహిళను ఆమె కూతురు వేధింపులకు గురిచేసిందని తెలిపారు.74 సంవత్సరాల వయిస్సులో ఇబ్బంది పడుతున్న మనోరమకు న్యాయం జరగాలని రాష్ట్ర కార్యవర్గ సమావే శంలో రాష్ట్ర అధ్యక్షుల దృష్టికి తీసుకువచ్చారు.దీనిపై రాష్ట్ర కార్యవర్గ సమా వేశంలో అధ్యక్షులు స్పందిస్తూ ఆమె కుమార్తెకు కౌన్సిలింగ్ యిస్తామని చెప్పారు. అప్పటికీ వినకపోతే రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో చర్చించి నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని చెప్పారు.ప్రస్తుతం రాష్ట్ర కోశాధికారి రాజీనామా చేయడంతో కొత్తగా ఉమా మహేశ్వరను నూతన రాష్ట్ర కోశాధికారిగా ఏక గ్రీవంగా ఎన్నుకున్నారని తెలిపారు.రాష్ట్ర ఉపాధ్యక్షులు ముని గోపాలకృష్ణ, వెలుసునాథ్,సాగర్ ఘనంగా సన్మానించారు. రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ సంఘ సభ్యులు సీనియర్ సిటిజన్స్ గౌరవానికి భంగము కలిగేలాగా వారి పిల్లలు ప్రవర్తించినచో వారు అధ్యక్షులు పరమేశ్వర రెడ్డి దృష్టికి తీసుకెళ్ళాలని చెప్పారు.రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మినిట్స్ చదివి వినిపించారు.

# విజయవాడలో గంగనపల్లి వెంకటరమణ కవితా గానం



రాజంపేట, మేజర్‌న్యూస్ అమ్మ భాషను కాపాడుకుందాం... ఆత్మాభిమానం పెంచుకుందాం... అనే నినాదంతో విజయవాడలో జరుగు తున్న 6వ ప్రపంచ తెలుగు రచయితల మహాసభలలో రాజంపేట పట్టణానికి చెందిన తెలుగు పండితులు, కవి గంగనపల్లి వెంకటరమణ పాల్గొని కవితా గానం చేశారు. అమరజీవి పొట్టి శ్రీరాములు, చెరుకూరి రామోజీరావుల పేరుతో నిర్వచించే ప్రధాన వేదికపై ఆదివారం ఆయన పద్య కవితను గానం చేశారు.తెలుగు భాష గూర్చి తెలుపుచుందు" అనే శీర్షికతో గంగనపల్లి వెంకట రమణ రచించి ఆలపించిన సీస పద్యం సభను అలరించింది. తమిళ నాడు, కర్ణాటక, మహా రాష్ట్ర, కేరళీయులు తమ తమ భాషలను అభిమాని స్తుండగా తెలుగు వాళ్ళు మాత్రం తెలుగును నిర్లక్ష్యం చేస్తున్నారని ఆయన ఆవేదన చెందారు. మధురమైన మన మాతృభాష గొప్పదనాన్ని తెలుగు వారం దరికీ కవులు, రచయితలు పంచాలని కోరుతూ చేసిన పద్యగానం సభను ఆకట్టు కుంది. కార్యక్రమంలో డాక్టర్ మండలి బుద్ధ ప్రసాద్, ఆచార్య యార్లగడ్డ లక్ష్మి ప్రసాద్, గుత్తికొండ సుబ్బారావు, డాక్టర్ జి.వి.పూర్ణ చందు గంగనపల్లి వెంకటరమణ అభినందించారు.

# జాతీయస్థాయి కుస్తీ పోటీకు ఎంపికైన విద్యార్థులు




సిద్దవటం మేజర్ న్యూస్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరులో జరిగిన కుస్తీ పోటీలో బాగా రాణించి జాతీయస్థాయి కి ఎంపికైన శ్రీ నలంద విద్యార్థులు బి.శ్రీశశాంక్ 10వ తరగతి, ఎస్.పాజిల్ 9 వ తరగతి విద్యార్థు లను మండల విద్యాశాఖ అధికారి ఏం.విలియం రాజు అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాలలో జరిగిన ఓ కార్యక్రమానికి హాజరైన ఆయన కాలిగ్రఫీ (చేతిరాత) లో మంచి నైపుణ్యం గల విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించి వారికి గుర్తుగా బ్యాడ్జిలను అందజేశారు. చేతిరాత బాగుంటే తలరాత బాగుం టుందని ఇక్కడ చదువుతున్న ప్రతిఒక్క విద్యార్థి చేతిరాత అద్భుతంగా ఉందని ఇందుకు కృషిచేస్తున్న స్కూల్ యాజమాన్యాన్ని, చేతిరాత నేర్పుతున్న ప్రశాంతిని ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో ఇన్చార్జి అడ్మినిస్టేటివ్ ఆఫీసర్ బాబు, పాఠశాల కరెస్పాండెంట్ బాలుగారి వెంకట సుబ్బయ్య , అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఓబనపల్లెలో రోడ్డుపై మురికి నీరు, వెలగని వీధిలైట్లు



రైల్వేకోడూరు(రూరల్) మేజర్‌న్యూస్ రైల్వే కోడూరు మండలం ఓబనపల్లి హరిజనవాడ లో కొన్ని నెలలుగా రోడ్డుపై మురిగి నీరు నిండి పోయింది. వాటి ప్రభావంతో ఆ రోడ్డుపై వెళు న్న వృద్ధులు జారిపడి కాళ్లు చేతు లు విరిగిపోయినాయిని గ్రామస్తు లు ఈశ్వరమ్మ ఎరుకలమ్మ జగదీష్ సుభాషిని సుబ్బ లక్ష్మమ్మ రామలక్ష్మమ్మ చిన్నక్క తదితరులు విలేకరుల వద్ద వాపోయారు. ముఖ్యంగా ఈ సమస్యపై పలుమార్లు సెక్రటరీలకు ఫిర్యాదు చేశామని, స్పందనలో కూడా ఫిర్యాదు చేసిన ఎటువంటి చర్యలు చేపట్టలేదని వారు ఆవేదన తో తెలిపారు. అదే గ్రామానికి వీధిలైట్లు కూడా ఒక్కటి కూడా వెలగనేలేదని కారు చీకట్లో నడవాల్సి వస్తుందని గ్రామస్తులు తెలియజేశారు. విద్యుత్ దీపాలు లేనందున విష పురుగులు దాడి చేసే ప్రమాదం ఉందని వారు ఆవేదన వెలిబుచ్చారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చొరవ చూపి వీధిలైట్లను మురికి నీటిని తక్షణమే తీసివేయాలని దళితులు కోరుతున్నారు.

# టిడిపి సభ్యత్వాలు కోటికి చేరువ కావడం సరికొత్త చరిత్ర

మదనపల్లెటౌన్,మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకం గా చేపట్టిన సభ్యత్వ నమోదు కార్యక్రమాలు తుది అంకానికి చేరుకున్నాయి. ఆదివారం కొండామర్రిపల్లె పంచాయతీ, సత్యసాయి కాలనీలో టిడిపి నాయ కులు బోనాసి జాన్‌బాబు ఆధ్వర్యంలో జరిగిన సభ్యత్వ నమోదు కార్య క్రమాని కి సీనియర్ నాయకులు జయరాం యాదవ్ హాజరయ్యారు.ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ ఏపీలో 45 సంవత్సరాల సుధీర్ఘ చరిత్ర కలిగిన తెలుగు దేశం పార్టీ విశేష ప్రజాదరణ పొందుతుందన్నారు. తెలుగుదేశం పార్టీని సీఎం చంద్రబాబు నాయుడు, యువ మంత్రి నారా లోకేష్ సమర్థవంతంగా ముందు కు తీసుకెళుతున్నారన్నారు. కార్యకర్తల శ్రేయస్సు, సంక్షేమాన్ని దృష్టిలో ఉంచు కొని సభ్యత్వ నమోదుకు శ్రీకారం చుట్టారన్నారు. ఇప్పటివరకు కోటిమంది దాకా టిడిపి సభ్యత్వాలు తీసుకోవడం సరికొత్త చరిత్ర అని తెలిపారు. సభ్యత్వ నమోదు తీసుకున్న ప్రతి ఒక్కరికి రూ.5 లక్షల ప్రమాద భీమా,సంక్షేమ పథకాలు వర్తిస్తాయని పేర్కొన్నారు.మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ బాషా సూచనలు మేరకు నిర్విరామంగా సభ్యత్వ నమోదు చేపట్టామని,రేపటితో సభ్యత్వ నమోదు గడువు ముగుస్తుందని కార్యక్రమంలో తిమ్మరాయప్ప, శ్రీనివాసులు, ఆవుల రెడ్డెప్ప టిడిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# సత్తన్న కుటుంబానికి న్యాయం చేస్తాం



గాలివీడు, మేజర్ న్యూస్ గత వారంలో హత్యకు గురైన కళాకా రుడు సత్తన్న అలియాస్ వెంకట రమణ కుటుంబానికి న్యాయం చేస్తామని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర వడ్డెర సాధికారత సమితి కన్వీనర్ వెంకట్ పేర్కొ న్నారు. ఆయన ఆదివారం నూలువీడు పంచాయతీ కొత్త బండి వాళ్ళ పల్లెలోని హత్యకు గురైన కళాకారుడు సత్తన్న కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం వారి తల్లికి 10000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ రోజుల్లో ఇంత నవ నాగరికత కలిగిన సమాజంలో సాటి మనిషిని హత్య చేయడం అన్యాయ మన్నారు. మూగ మహిళ అయిన తల్లిని నాటకాలు ఆడుతూ పోషించే సత్యన్నాను హత్య చేయడం అమానుష మన్నారు. సత్యనన్ను అన్యాయంగా హత్య చేసిన వారికి యావ జీవ కారాగారి శిక్ష విధించాలని తెలిపారు. మృతుని కుటుంబానికి స్థానిక రాష్ట్ర మంత్రి అయిన మండిపల్లి రాంప్రసాద్ రెడ్డితో చర్చించి ప్రభుత్వపరంగా సహాయ సహ కారాలు అందించడానికి కృషి చేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో వడ్డెర సేవాదళ్ అధ్యక్షులు పవన్ కుమార్ స్థానిక వడ్డెర నాయకులు జగన్నాథ, మేస్త్రి వెంకటరమణ, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# వెలుగు గ్రూపు వారు వేధిస్తున్నారు



రైల్వేకోడూరు(రూరల్) మేజర్ న్యూస్ రైల్వే కోడూరు మండలం లోని రాఘవ రాజుపురం గ్రామంలో లక్ష్మీ నరసింహ పొదుపు గ్రూపులో ఎన్నో సంవ త్సరాలుగా ఉన్నానని గ్రామానికి చెందిన దేవి తెలిపారు. శనివా రం ఆమె విలేకరులతో మాట్లా డుతూ కూలి నాలి చేసుకొని పొదుపు గ్రూపులో ఉన్నానని, అయితే గ్రూపులో ఉన్న యాని మేటర్ తనను గ్రూపు నుండి తీసివేయాలని దురుద్దేశంతో ప్రయత్నాలు చేస్తున్నదని అయితే తాను ఏరియా కోఆర్డినేటర్ కు, ఏపిఎం ఫిర్యాదు చేశానని అయితే కావాలని తన బదులు వేరే వారిని ఎక్కించి లోన్ తీసుకోవాలని దురుద్దేశంతో ప్రయత్నాలు చేస్తున్నారని దేవి ఆవేదన వ్యక్తం చేసింది. తన కూతురికి ఆరోగ్యం సక్రమంగా లేదని, తాను కూడా అనారోగ్యంతో బాధపడుతున్నానని దీనిపై జిల్లా ఉన్నతాధికారులు చొరవ చూపాలని వేడుకుంటుంది.

## నిండు కుండలా కన్యక చెరువు



నందలూరు మేజర్‌న్యూస్: నందలూరు మండలంలోని ప్రధాన చెరువు కన్యకాచెరువు రెండేళ్లుగా నీళ్లు లేక ఎడారిలాగా అనిపించి నటువంటి చెరువు ఏడాది కురిసిన వర్షాలకు చెయ్యేరు నుండి వచ్చిన ప్రవా హంతో నిండుకుండలా దర్శనమిస్తుంది. గత నెల జరిగిన నీటి సంఘం అధ్యక్ష ఎన్నిక ల్లో ఏకగ్రీవంగా కన్యకా చెరువు అధ్యక్షుడిగా భుశెట్టి వెంకటసుబ్బయ్య ఎన్నిక కావడం జరిగింది. అప్పటినుండి అతను చెరువును నీటి నింపాలని చెరువు కాలువ పూడిక తీసి వర్షాలకు వచ్చిన నీటితో కాలువ ద్వారా చెరువుకు మళ్లిం చడం జరిగింది. ఈ చెరువు నిండడంతో మత్స్యకారులు ఆనందానికి అవధు లు లేవు. రెండు సంవత్సరాల వరకు చెరువులో నీళ్లు ఉంటాయని వాటి ద్వారా మత్స్యకారులు తమ వ్యాపారాన్ని సాగించు కోవచ్చు అని ఆనందంలో ఉన్నారు. చెరువు నిండడం ద్వారా భూగర్భ జలాల పెరిగి నీరుసమృద్ధిగా మండలానికి నిల్వ ఉంటుందని ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు.

## 31వతేదీ సహాయ పరికరాల పంపిణీ కార్యక్రమం

### అధ్యక్షులు మల్లు సుబ్బనరసారెడ్డి



రైల్వే కోడూరు, మేజర్ న్యూస్ అన్నమయ్య జిల్లా రైల్వేకోడూరు హెచ్ఎంఎం హైస్కూల్ నందు సెప్టెంబర్‌లో జరిగిన విభిన్న ప్రతిభావంతుల సహాయ పరికరాల కోసం దరఖాస్తు చేసుకున్న వారికి ఈనెల 31వ తేదీన రైల్వే కోడూరు హెచ్ఎంఎం హైస్కూల్ నందు కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా సహాయ సంచాలకులు ఆధ్వర్యంలో సహాయ పరికరాలు అందించడం జరుగు తుంది. కావున అర్హులైన లబ్ధిదారులు ఈ కార్యక్రమానికి ఉదయం 8 గంటలకు హాజ రు అవ్వగలరని పత్రికా సమావేశంలో విభిన్న ప్రతిభావంతుల సమైక్య సేవా సంఘ అధ్యక్షులు మల్లు సుబ్బనరసారెడ్డి తెలిపారు.

## బిజెపి మండల అధ్యక్షుడుగా బాపూజీ



చిట్వేలి మేజర్‌న్యూస్ అన్నమయ్య జిల్లాచిట్వేలి మండలం ఈ రోజు బిజెపి పార్టీ సంస్థాగత ఎన్నికల సందర్భంగా మండల పార్టీ అధ్యక్షు ని ఎన్నిక జరిగింది బూత్ కమిటీ సభ్యులు క్రియాశీలక సభ్యులు ఏక గ్రీవంగా రెండవ సారి బాపూజీని బిజెపి మండలాధ్యక్షుడుగా ఎన్నుకున్నారు బిజెపి మం డల అధ్యక్షుడిగా ఎన్నికైన బాపూజీ మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరిం చిన పెద్దలకు బూతులు కమిటీ సభ్యులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియ జేశారు అన్నమయ్య జిల్లా బిజెపి అధ్యక్షులు సాయి లోకేష్ ఆదేశాలు దిశా నిర్దేశము తను తప్పకుండా పాటించి కార్యకర్తల శ్రేయసుకు పాటుపడతానని ఆయన అన్నారు. సమావేశంలో ఆర్వో శ్రీనివాసులు అసెంబ్లీ కన్వీనర్ చంగల్ రాజు ఆకేపాటి వెంకటరెడ్డి తోట శ్రీనివాసులు సుబ్బారావురామ సుబ్బారెడ్డి కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి వెంకటేష్‌నాయుడు కిసాన్ మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి నిర్మలానంద లక్ష్మి బూత్ అధ్యక్షులు క్రియాశీల సభ్యులు సీనియర్ నాయకులు ఈ సమావేశానికి హాజరయ్యారు

## రైతులను గాలికొదిలేసిన ప్రభుత్వాలు




వీరబల్లి మేజర్ న్యూస్: మన దేశంలో, రాష్ట్రంలో సారవంతమైన భూములు, అనుభవజ్ఞులైన కష్టపడే రైతులు, ఆదాయాలు పెరిగిన ప్రజా ప్రభుత్వాలు ఉండి కూడా అసంఖ్యాక రైతులు ఎందుకు అధోగతి పాలవు తున్నారు? అన్ని రంగాలు దినదినాభివృద్ధి సాధిస్తున్నా ఒక్క వ్యవసాయ రంగం మాత్రమే ఎందుకు కుచించుకుపోతున్నది? ఆర్థికాభివృద్ధి ఎగసిపడుతున్నదని గొప్పలు చెప్పుకుంటున్న పాలకులు వ్యవసాయాభివృద్ధిపై నీళ్ళు నమలడం ఎందుకు? ఎన్ని ఇబ్బందులు ఎదురైనా వెనుకకు తగ్గకుండా మొండి ధైర్యంతో రైతులు సేద్యం కొనసాగిస్తున్నారు కాబట్టే ఈ మాత్రం అన్నమైనా జాతికి దొరుకు తున్నది. వారు కూడా విరక్తితో ఒక ఏడాది కాడి పడేస్తే, మన దేశంలో ఉన్న 140 కోట్ల జనాభాగతి అధోగతి కాక తప్పదు. వ్యవసాయ రంగాన్ని ఇతర పరిశ్రమలతో సమానంగా పరిగణించి రైతుకు ఆర్థిక వ్యవస్థలో భాగస్వామ్యం కల్పించి పెద్ద ఎత్తున నిధులు ప్రవహింపచేస్తే తప ఏ ఈ రం గం బతికి బట్ట కట్టే పరిస్థితి కనుపించడం లేదని ఎన్నో కమిటీలు ప్రభుత్వా లకు సిఫారసు చేశాయి. వాటి అమలుకు మాత్రం ప్రభుత్వాలు పూనుకోవడం లేదు. రైతు సౌభాగ్యమే తమ ధ్యేయమంటూ ప్రభుత్వాలు జోలపాటలతో రైతుల్ని మభ్యపెడుతున్నాయి. అలుపెరుగని శ్రామికుల్లా రైతులు బతుకు పోరు చేస్తూ జాతికి ఆహారాన్ని అందిస్తుంటే అధికారంలో ఉన్న ప్రభుత్వాలు వారిని బిచ్చగాళ్ళుగా చేస్తున్నాయి. ఈ పరిస్థితుల్లో రైతులు సంఘటితమై ఉద్యమించ వలసిన తక్షణావసరం నేడు ఎదురయ్యింది. ప్రభుత్వ విధానాలు ఏ రాజకీయ పార్టీ నాయకులకో సంబంధించినవి కావు. దేశంలో, రాష్ట్రంలో రైతాంగం దయనీయ దుస్థితిపై ప్రతి ఒక్కరూ జాలి ఒలకబోస్తున్నారు.

ప్రభుత్వం అందించే రాయితీలు, రుణ మాఫీలు స్వయంగా వ్యవసాయం చేయకుండా ఉన్న భూకామందులకే లభిస్తున్నాయని తెలిసినా ప్రభుత్వం కౌలు రైతుల సమస్యలపట్ల దృష్టి సారించడం లేదు. వ్యవసాయం ద్వారా రోజు గడవని రైతులు, ధరలు పెరిగి ఆహారం సమకూర్చుకోలేక పోతున్న ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు చర్చలోకి రాకుండా వాస్తవాలను మరుగు పరచి అప్రధాన సమస్యల్ని ప్రధాన సమస్యలుగా ముందుకు తెస్తూ ప్రజల దృష్టిని మరలుస్తున్నారు. రైతులు, ప్రజలు సమస్యలపై ఆందోళనలు చేపడితే పోలీసు బలగాల సహాయంతో అణిచివేస్తున్నారు. వ్యవసాయ రంగానికి ప్రకృతి విధ్వంసం ఒక సవాలు! అందువల్ల కూడా ఆ రంగం గాలిలో దీపంలా మారింది. వాతావరణం అనుకూలంగా ఉంటే అది తమ ఘనతగా చెప్పుకుంటూ, నష్టం జరిగితే దానిని ప్రకృతిపై, ప్రతిపక్షాలపై నెట్టేస్తోంది ప్రభుత్వం. సముద్ర తీరం ఉన్నప్పుడు, వచ్చే అకాల వర్షాలు, వరదలు, తుఫానుల బారినుంచి రైతుల్ని, ప్రజల్ని రక్షించడం ప్రభుత్వాల బాధ్యత కాదా? ఫలసాయం చేతికందే దశలో విపత్తుల విధ్వంసానికి రైతుల కష్టార్జితం పొలాల లోనేక ఎళ్ళిపోతోంది. రాష్ట్రంలో అరగంటకొక చావు గంట మోగు తోంది. ప్రకృతి వైపరీత్యాలను నిలువరించడం సాధ్యం కాకపోయినా, వాటి వల్ల నష్ట పోయిన రైతాంగాన్ని ఆదుకోవడంపైన, వాటిని ప్రణాళికా బద్ధంగా ఎదు ర్కొని నష్టాలను తగ్గించే శాశ్వత పథకాలను చేపట్టడంపైనా ప్రభుత్వాలు శ్రద్ధ చూపడం లేదు.

**పన్నులు** కొత్త వ్యవసాయ విధానాలు రైతులకు అందుబాటులో ఉన్నా, వాటిని అనుసరించడానికి అవసరమైన తక్కువ ఖర్చు కాగల రుణ సౌకర్యాన్ని ప్రభుత్వం కల్పించడం లేదు. మార్కెట్ హెచ్చు తగ్గులనుంచి రైతుకు రక్షణ లేదు. రైతుల ఆదాయం పెరిగే విధంగా వారికి నైపుణ్యం, పెట్టుబడులు, యంత్రాలు స మకూర్చడం లేదు. వారి ఆర్థిక పరిస్థితిని మెరుగు పరచడానికి ప్రవేశపెట్టిన అరకొర పథకాలు కాగితాలకే పరిమితమవుతు న్నాయి. రాష్ట్ర ప్రభుత్వం రైతులనుంచి సెజ్లు పేరుతో పంట భూముల్ని చేజిక్కించుకుంటూ వారిని వ్యవసాయానికి దూరం చేస్తున్నది. దాంతో సారవంతమైన భూముల్లో కాం క్రీట్ భవనాలు వెలుస్తున్నాయి. ప్రభుత్వ ప్రోత్సాహం లేక, వ్యవసాయం గిట్టుబాటు కాక అనేకమంది రైతులు సొంతభూ ముల్ని కౌలుకిచ్చి వలసలు పోతున్నారు. కౌలు రైతులు వ్యవసాయం గిట్టుబాటు కాక, యజమానులకు కిస్తీలు కట్టలేక కుదేలై అప్పుల ఊబిలో కూరుకు పోతున్నారు. బ్యాంకుల రుణాలు వాస్తవంగా వ్యవసాయం చేస్తున్న కౌలు రైతులకు కాక భూస్వాములకే చేరుతున్నాయి. బీమా పథకం వీరికి వర్తించడం లేదు. ఫలితంగా గుండె ఆగో, ఆత్మహత్యకు పాల్పడో పిట్టల్లా రాలిపోతున్నారు. ఉత్పత్తి ధరపై 150 శాతం అధికంగా రైతుకు అందేలా చూడాలని స్వామినాథన్ కమిటీ చెపి నా, అదే విషయాన్ని తాజాగా ముఖ్యమంత్రుల కమిటీ సిఫారసు చేసినా అమలు కావడం లేదు. మన దేశం ఏవిధంగా పరాధీనమవుతున్నదో స్వామినాథన్, జయతీఘోష్ వంటి నిపుణులు వివరించారు.

## రాష్ట్రాన్ని చక్కబెడుతున్న సీఎం చంద్రబాబు : ఎమ్మెల్యే షాజహాన్





మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ : తన అనుభవంతో సీఎం చంద్రబాబు రాష్ట్రాన్ని చక్కబెడుతున్నారని, మాజీ సీఎం జగన్ చేసిన పాపాలు ఏపీ ప్రజలకు శాపాలుగా మారాయని ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా పేర్కొన్నారు.ఆదివారం తన నివాసం వద్ద ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో నాయకులతో కలిసి ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి చేసిన అడ్డగోలు ఒప్పందాలతోనే ప్రస్తుత రాష్ట్ర ప్రజలపై విద్యుత్ చార్జీల భారం పడుతోందన్నారు.ఐదేళ్లలో పదిసార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి,ట్రూ ఆఫ్ చార్జీలతో ప్రజల నడ్డి విరిచిన ఘనత వైకాపాదేనన్నారు. ఆ పార్టీ నాయకుల దాడులు, దౌర్జన్యాలు ఇప్పటికీ ఆగడం లేదన్నారు. వారు ఒకటే గుర్తుపెట్టుకోవాలని ఇది వైకాపా ప్రభుత్వం కాదని, కూటమి ప్రభుత్వమని తప్పు చేస్తే ఎవరిని విడిచి పెట్టే ప్రసక్తే లేదని హెచ్చరించారు.ప్రభుత్వ అధికారులపై దాడులు చేయడం వైకాపా నీచ సంస్కృతికి నిదర్శనమన్నారు. దాడిలో గాయపడిన ఎంపీడీవోను ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పరామర్శించడం మంచి సంస్కృతికి నిదర్శనం అన్నారు.ఒకవైపు అభివృద్ధి,మరోవైపు సంక్షేమ పథకాలు అమలుపై సీఎం చంద్రబాబు దృష్టి సారించారన్నారు. నియోజకవర్గంలో అభివృద్ధి,సంక్షేమ పథకాలను ప్రణాళిక బద్ధంగా ముందుకు తీసుకెళ్తున్నామన్నారు. ఇందుకు నాయకులు, కార్యకర్తల సహకారం మరువలేనిదన్నారు. ఇప్పటికైనా వైసీపి నాయకులు బుద్ధి తెచ్చుకోవాలని హితవు పలికారు. కార్యక్రమంలో ఆర్.జె.వెంకటేష్, నాగూర్ వలి, షంషీర్, ఎస్.ఏ.మస్తాన్, బెల్లరెడ్డి ప్రసాద్, గుత్తికొండ త్యాగరాజు, ముసలికుంట నాగయ్య, మోడెం సిద్ధప్ప, కమలామ్రి కృష్ణ,నాగార్జున బాబు,రాటకొండ మధుబాబు, చల్లా నరసింహులు, రెడ్డి రాంప్రసాద్, జంగాల వెంకటరమణ, సంగం శ్రీనివాసులు, యర్రబల్లి వెంకటరమణారెడ్డి,జెసిబి మధు, జెసిబి వేణు, గురునాథ్ యాదవ్, జి.వి.నాయుడు, చంద్రశేఖర్, గురుమూర్తి,శ్రీరాములు, వేమయ్య,దుబ్బిగాళ్ల భాస్కర్, బాబా, బైగారి భారతీనాయుడు, రాజా నాయుడు, విజయమ్మ, సాకే లక్ష్మీదేవి, నాగమణి,రాజేష్,మంజునాథ్, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జగన్ అవినీతి వల్లే విద్యుత్ భారాలు

(మొదటి పేజీ తరువాయి)

పునరుత్పాదక విద్యుత్‌ను సీఎం చంద్రబాబు తిరిగి అందుబాటులోకి తీసుకుని వచ్చారన్నారు. కేవలం సీఎం చంద్రబాబుకు పేరు వస్తుందన్న అక్కసుతోనే జగన్‌రెడ్డి నాడు పీపీఏలను రద్దు చేశారన్నారు. పీపీఏలను రద్దు చేయడం కారణంగా విదేశీ బ్యాంకర్లు, పెట్టుబడిదారులు కేంద్రానికి ఫిర్యాదు చేశారని, ఈ కారణంగా విద్యుత్ విని యోగించు కోక పోయినా డబ్బు చెల్లించాల్సి వచ్చిందన్నారు. మరోవైపు జగన్ తన కమీషన్ల కు కక్కుర్తి పడి ఎక్కువ రేటుకు విద్యుత్ కొనుగోలు చేశారని విమర్శించారు. జగన్ మోహన్ రెడ్డి ఐదేళ్ల కాలంలో కనీసం ఒక్క మెగా వాట్ కూడా విద్యుత్ ఉత్పత్తి చేయ లేదన్నారు. రాష్ట్రానికి జగన్ చేసినంత నష్టాన్ని ఏ రాజకీయ నాయకుడూ చేయలే దని దుమ్మెత్తి పోశారు. విద్యుత్ వ్యవస్థ గురించి మాట్లాడే అర్హత జగన్ కోల్పోయారన్నారు. విద్యుత్ చార్జీలపై జగన్‌మోహన్‌రెడ్డి ధర్నాలకు పిలుపునివ్వడం మరో తుగ్లక్ చర్య అని మండి పడ్డారు. తాను పెంచిన విద్యుత్ చార్జీలపై తానే ధర్నాలకు పిలుపునిచ్చారని ఎద్దేవా చేశారు. కృష్ణపట్నం విద్యుత్ ప్లాంట్‌కు నాసిరకం బొగ్గును సరఫరా చేశారని, నాలుగు లక్షల టన్నులు కృష్ణపట్నం ప్లాంట్ కోసం కొనుగోలు చేస్తే దానిలో లక్ష టన్నులు నాసిరకం కొనుగోలు చేశారని ఆరోపించారు. నాసిరకం విద్యుత్ కొనుగోళ్లపై ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, ఇందుకు సంబంధించిన వారిపై విచారణకు ఆదేశిస్తామని చెప్పారు. విద్యుత్ శాఖకు అందించిన సేవలకు సన్మానం చేయాలని జగన్ అంటున్నారని, ప్రజలు ఇప్పటికే 11సీట్లు ఇచ్చి జగన్‌ను ఘనంగా సన్మా నించారన్నారు.

**జగన్ తప్పులతో విద్యుత్ వ్యవస్థ నాశనం...**

జగన్ తప్పులతో నాశనమైన విద్యుత్ వ్యవస్థను ముఖ్యమంత్రి చంద్రబాబు సరిదిద్దు తున్నారని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు. ప్రజల్లో ఉనికి కోల్పోయిన వైసీపీ ధర్నాలు చేస్తోందని, వైసీపీ డ్రామాలను ప్రజలు నమ్మరన్నారు. ధర్నాల్లో పాల్గొనాలని జగన్ ఇచ్చిన పిలుపు నకు ప్రజల్లోనే కాకుండా, సొంత పార్టీలో కూడా స్పందన లేదన్నారు. జగన్ మోహన్ రెడ్డిపై కార్యకర్తలే తిరగబడే పరిస్థితిని తెచ్చుకున్నారన్నారు. కాంట్రాక్టు పనులు చేయించి బిల్లులు ఎగ్గొట్టారన్నారు. వైసీపీ కార్యకర్తలే జగన్ రెడ్డిపై తిరగబడే పరిస్థితి ఏర్పడిందన్నారు. తన ఐదేళ్ల పాలనలో 10 సార్లు విద్యుత్, పలుమార్లు బస్సు చార్జీలను జగన్ పెంచారని గుర్తు చేశారు. నాడు జగన్ తెచ్చిన పాలసీలను చూసి ఒక్కరూ కూడా పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రాలేదని, విద్యుత్ వ్యవస్థకు రూ. 1.29 లక్షలకోట్లు మేరఅప్పులు చేశారని విమర్శించారు.

# జ్వరాలు అదుపులో ఉన్నాయి

### సూచనలు జాగ్రత్తలు పాటించండి
### సబ్ యూనిట్ అధికారి: సిద్దయ్య



పులివెందుల అర్బన్, మేజర్‌న్యూస్ : పులివెందుల సబ్ యూనిట్ పరిధిలో తాళ్లపల్లి, వేముల, నల్లపురెడ్డిపల్లి, లింగాల బిదినంచెర్ల, సింహాద్రిపురం, కోవరంగుట్టపల్లి, తొండూరు, సంత కొవ్వూరు, అర్బన్ హెల్త్ సెంటర్ నగరిగుట్ట, బాకరాపురం పరిధిలోని గ్రామాలలో ప్రస్తుతానికి విష జ్వరాలు లేవు అని సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య అన్నారు. ప్రస్తుతం ఎక్కడైనా సీజనల్ వ్యాధులు ఉన్నట్లయితే ఆయా గ్రామాల్లో పర్యటిస్తూ ఇంటి పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఏ.ఎన్.ఎం.లు, ఆశా కార్యకర్తలు ద్వారా అవగాహన కల్పిస్తున్నామన్నారు. ముఖ్యంగా వైద్యులు ఇచ్చే సలహాలను ప్రజలు పాటించాలన్నారు, జ్వరాలు ఉన్న గ్రామాల్లో ఎప్పటికప్పుడు దోమల నివారణ కొరకు ఏ.సీ.ఎం. పైత్రం పిచికారి చేస్తున్నామన్నారు, అలాగే అబేట్ పిచికారి చేసి లార్వాను ప్రారంభ దశలోనే నాశనం చేస్తున్నామన్నారు, సబ్ యూనిట్ పరిధిలోని తొమ్మిది ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు రెండు పట్టణ ఆరోగ్య కేంద్రాలులలో అందరు ల్యాబ్ టెక్నీషియన్లు పనిచేస్తున్నారు. ఎక్కడైనా మలేరియా, డెంగ్యూ వ్యాధులు నిర్ధారణ అయితే ల్యాబ్ టెక్నీషియన్ లు వెంటనే సమాచారం మాకు తెలియజేస్తున్నారు. వెంటనే మేము సూపర్ వైజార్ లు, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు ఆ గ్రామంలో పర్యటించి ఇంటింటా ఫీవర్, సర్వే లార్వా సర్వే మొదలగు కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని సిద్దయ్య తెలిపారు.

# నిరుపేద ఎల్లమ్మ కుటుంబానికి నిత్యవసర సరుకులు

### మనం మన గ్రామం సేవ సమితి ఆధ్వర్యంలో 7వ కార్యక్రమం..



వల్లూరు, మేజర్‌న్యూస్, ఆపదలో ఉన్న వారికి సహాయం చేయడంలో మనం మన గ్రామం సేవా సమితి ఆదరణ చూపుతుంది, వల్లూరు మండలంలో మనం మన గ్రామం సేవ సమితి ఆధ్వర్యంలో ప్రతి నెల ఒక నిరుపేద కుటుంబానికి ఆపద సహాయం చేయండి అని అడగగానే ఆ కుటుంబానికి కావాల్సిన నిత్యవసర సరుకులు అందించి ధైర్యం చెప్పి రావడం జరుగుతుంది, అదేవిధంగా ఈనెల 7వ కార్యక్రమంలో భాగంగా గోటూరు గ్రామంలో ఎల్లమ్మ అనే నిరుపేద కుటుంబానికి మనం మన గ్రామం సేవా సమితి సభ్యులు పెంచల్ రెడ్డి, వేద వ్యాస రెడ్డి, మామిళ్ళ చిన్నారెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, సౌజన్య కుమార్ రెడ్డి, యుగంధర్ రెడ్డి లు, గ్రామవాసులు గూడూరు మాజీ సర్పంచ్ రామసుబ్బారెడ్డి, మున్రెడ్డి, శివానందరెడ్డి, బ్రహ్మానంద రెడ్డి లక్ష్మి రెడ్డి లతో కలిసి నిత్యవసర సరుకులు అందించడం జరిగింది, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి నెల ఒకసారి నిరుపేద కుటుంబాలను ఆదుకునే విధంగా మనం మన గ్రామం సేవా సమితి అడుగులేస్తుందని ప్రార్థించే పెదవుల కన్నా సహాయం చేసే చేతులు మిన్న అని ఎవరైనా సహాయపడాలి అనుకుంటే మీకు తోచిన కాడికి సహాయపడాలని తెలిపారు..

# ఆరోగ్య శాఖ మంత్రి గారు స్పందించి మృతిచెందిన గర్భిణీకి న్యాయం చేయండి : సిఐటియు



జమ్మలమడుగు మేజర్‌న్యూస్: ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ల నిర్లక్ష్యం కారణంగా గర్భిణీ మృతి వైద్యం పట్ల నిర్లక్ష్యం వహించిన డాక్టర్లను వెంటనే సస్పెండ్ చేయాలని సిఐటియు కార్యదర్శి దాసరి విజయ్ మాట్లాడుతూ జమ్మలమడుగు ప్రభుత్వ ఆస్పత్రికి రోగులు రావాలంటే పెంబేలు ఎత్తిపోతున్నారు దీనికి ఉదాహరణ కొలిమిగుండ్ల మండలానికి చెందిన సుమతి అనే గర్భిణీ ఈనెల 27శు క్రవారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో అడ్మిట్ అయింది. డాక్టర్ల సిజరిన్ తో పండంటి ఆడ బిడ్డకు జన్మనిచ్చింది. అనంతరం డాక్టర్లు సరైన వైద్యం చేయకపోవడంతో 28శనివారం బాలింత సుమతి మృతి చెందింది. సుమతి మృతికి బాధ్యత వహించాల్సిన డాక్టర్లు తమ తప్పు ఏమీ లేదని సన్నాయి నొక్కులు నొక్కుతున్నారు. డాక్టర్ల నిర్వాకం కప్పి పుచ్చు కోవడానికి బాలింతకు ఫిట్స్ (మూర్ఛపు) వచ్చిందని చెప్పున్నారు.నిండు సులాలతో ఉన్న సుమతికి ఎలాంటి వైద్య పరీక్షలు చేయకుండా సిజరిన్ ఎలా చేస్తారు. ఒకవేళ వైద్య పరీక్షలు చేసి ఉంటే గర్భవతి సుమతికి ఉన్న ఫిట్స్ ఉన్న సంగతి వైద్య పరీక్షలలో కనపడలేదా అని అన్నారు. గర్భిణీకి ఫిట్స్ ఉన్న సంగతి డాక్టర్లుగా మీరు గమనించలేదంటే మీరు చదివి డాక్టర్లయ్యారా లేక చదువును కొని డాక్టర్లయ్యారా అని ప్రజలు అగ్రహిస్తున్నారని తెలిపారు. సుమతికి చేసిన వైద్య పరీక్షలు మీడియాకు పత్రికా విలేకరులకు ప్రజా సంఘాల నాయకులకు చూపించాలని డిమాండ్ చేశారు. ఆరోగ్యశాఖ మంత్రి గర్భిణీ మృతి పట్ల స్పందించి నష్టపరిహారం 30లక్షలు ప్రకటించాలని వారు డిమాండ్ చేశారు.సంధ్య థియేటర్ రేవతి మృతి పట్ల ఆ రాష్ట్ర ప్రభుత్వం స్పందించిన తీరు లాగానే ప్రాణం విలువ ఎవరిదైనా ఒకటే కాబట్టి వెంటనే సంబంధిత అధికారులు స్పందించి సుమతి మృతికి కారుకులైన డాక్టర్లపై కేసులు నమోదు చేసి బాధ్యత కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో కమల్ భాష,హాజీ, జమాల్ బాషా, పాల్గొన్నారు.

# తిరుమల పాదయాత్ర భక్తులకు భోజన కార్యక్రమాలు



సింహాద్రిపురం, మేజర్‌న్యూస్ : తిరుమల పాదయాత్రకు బయలుదేరిన భక్తులు సింహాద్రిపురం గ్రామానికి చేరుకోగా సింహాద్రిపురం గ్రామానికి చెందిన కృష్ణారెడ్డి భక్తులకు భోజన కార్యక్రమాలు ఏర్పాటు చేయగా, ప్రముఖ పారిశ్రామికవేత్త మహేశ్వర్ రెడ్డి రాత్రివేళ బస చేసేందుకు వసతి ఏర్పాటు కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాదయాత్ర భక్తులు మాట్లాడుతూ మహారాష్ట్రకు చెందిన 6 మంది భక్త బృందం తిరుమల పాదయాత్రగా 30 రోజుల క్రితం బయలుదేరి శనివారం రాత్రి సింహాద్రి గ్రామం చేరుకోవడం జరిగిందని, ఆదివారం ఉదయం మళ్లీ తిరుమల పాదయాత్రకు బయలుదేరి ఏడు రోజులకు తిరుమల కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకుని తిరిగి వారి స్వగృహానికి వెళతామని తెలియజేస్తూ వారికి భోజన సదుపాయము వసతి కల్పించిన వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సింహాద్రిపురం గ్రామ భక్త బృందం పాదయాత్ర భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ(ఎం) 12వ మహాసభలను జయప్రదం చేయండి



కమలాపురం, మేజర్‌న్యూస్ : కమలాపురం మార్కెట్ యార్డ్ ఆవరణం నందు సిపిఎం జిల్లా మహాసభల గోడపత్ర ఆవిష్కరణ జరిగింది ఈ కార్యక్రమానికి సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు కామన నురు శ్రీనివాసులురెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ఆవిష్కరణ జరిగింది అనంతరం మాట్లాడుతూ మహాసభ సందర్భంగా బహిరంగ సభ ఏర్పాటు చేయడం జరుగుతున్నది ఈ సభకు ముఖ్య అతిథి : కామ్రేడ్ ఎం.ఎ. గఫూర్, మాజీ ఎమ్మెల్యే, సిపిఎం కేంద్రకమిటీ సభ్యులు ప్రధాన ఉపన్యాసకులు : కామ్రేడ్ కె. ప్రభాకర్ రెడ్డి, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుల హాజరవుతారు ఈ. బహిరంగ సభను జయప్రదం చేయ వలసిందిగా కోరారు రాష్ట్ర అభివృద్ధి విషయంలో టిడిపి నాయకత్వంలోని ఎన్డీఎ సంకీర్ణ ప్రభుత్వం నిలదీయడానికి నోరు రావడం లేదు ఇటువంటి పరిస్థితుల్లో మన రాష్ట్ర ప్రయోజనాలను దెబ్బతీసేలా కేంద్ర ప్రభుత్వం చేస్తున్న ద్రోహాన్ని ధైర్యంగా ఎండగడుతూ ప్రజల్ని చైతన్యవంతం చేస్తోంది సిపియం. విశాఖ ఉక్కు పరిరక్షణ, అమరావతి రాజధాని నిర్మాణం, కరువు సమస్య, విద్యుత్ చార్జీలు, పన్నుల భారం, ప్రకృతి వైపరిత్యాలతో నష్టపోతున్న ప్రజల, అన్ని సమస్యలమీద పని చేస్తూ వాటి పరిష్కారం కోసం ప్రత్యామ్నాయ మార్గాలను సిపియం ముందుకు తెచ్చింది. రాష్ట్రంలో తిరుమల లడ్డుపై మతవిద్వేష రాజకీయం చేస్తూ సమాజంలో సహృద్భావ వాతావరణాన్ని విషపూరితంగా మార్చడానికి జరుగుతున్న కుట్రలను నిలువరించి ప్రజలమధ్య మతసామరస్యాన్ని, ఐక్యతను కాపాడుకోడానికి ప్రజలను సిపియం జాగ్రూతుల్ని చేస్తోంది. అధికార, ప్రతిపక్ష పార్టీల నిరంకుశ, ఏకపక్ష పోకడలను రాజీలేకుండా ప్రతిఘటిస్తూ నానాటికీ కరిగిపోతున్న ప్రజాస్వామ్య విలువలని, సాంప్రదాయాలని కాపాడుకునేందుకు సిపియం ప్రయత్నిస్తోంది. ప్రజల కష్టాల్లో పాలు పంచుకుంటూ ఇతోధికంగా ప్రజాసేవ చేయడంలో సిపియం ఎప్పుడూ ముందే ఉంది. బలహీనుల, ఇతర పేదల భూములను కబ్జా చేసే గ్రామీణ పెత్తందార్ల ఆగడాలను ప్రతిఘటిస్తూ ప్రజలకు అండగా నిలుస్తోంది. సామాన్య ప్రజలకోసం, బాధితులకోసం అనునిత్యం ఉద్యమించే సిపియం కి అండగా, వెన్నుదన్నుగా నిలిచి భుజం తట్టి ప్రోత్సహించవలసినది ప్రజలే, ప్రజల భాగస్వామ్యంతోనే సిపియం నిలబడి పోరాడుతుంది.జియాన్ కాలేజి నుండి, కడప నగరంలోని పురవీధుల్లో ప్రదర్శన అనంతరం ఐటిఐ సర్కిల్ వద్ద జరిగే సభకు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాల్సిందిగా కోరుచున్నాము పోరాటాలే ఊపిరిగా, ప్రజాసేవే పరమావధిగా పనిచేసే సిపిఎం కడప జిల్లా 12వ మహాసభలు జయప్రదానికి సహాయ సహకారాలు అందించడంతో పాటు మహాసభల అనంతరం ఇనుమడించిన బలంతో ప్రజలపక్షాన, ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాల మీద ఉద్యమాలు నిర్వహించడానికి అవసరమైన ఆర్థిక సహకారం అందించాలని సిపిఎం కమలాపురం కమిటీ విజ్ఞప్తి చేస్తుంది. ఈ కార్యక్రమంలో సుబ్బరాయుడు రాజేష్ ముక్తియార్ ,పండు, డానియల్ , దాదా పిరు, రమేష్, రామాంజనేయులు, రఫీ షామీర్, వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు

# రైతులు ఫసల్ బీమా ఇన్సూరెన్స్ నమోదు చేసుకోవాలి

### మండల వ్యవసాయ అధికారి పసల ప్రసన్న



మైదుకూరు, మేజర్‌న్యూస్ : మండలంలోని రైతు సోదరులకు రబీ సీజన్లో వేసినటువంటి వేరుశనగ సెనగ నువ్వులు మినుములు పెసర ప్రొద్దుతిరుగుడు అలాగే రబీలో వేసినటువంటి వరి పంటలకు ఫసల్ బీమా ఇన్సూరెన్స్ చేసుకోవడానికి డిసెంబర్ 31వ తేదీ చివరి గడువు కావున రైతులందరూ ఇంకా ఎవరైనా మిగిలిపోయి ఉన్నాచో ఈ అవకాశాన్ని వినియోగించుకోవాల్సిందిగా మండల వ్యవసాయ అధికారి పసల ప్రసన్న ఒక ప్రకటనలో తెలిపారు

# రైల్వే స్టేషన్‌లో మౌలిక సదుపాయాలు కల్పించాలి

ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం డిమాండ్



జమ్మలమడుగు, మేజర్‌న్యూస్: పట్టణంలోని రైల్వే స్టేషన్‌లో కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలని స్టేషన్‌లోని సమస్యలను ఉన్నతాధికారులు పరిష్కరించాలని చేనేత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు వీరణాల.శివ నారాయణ తెలిపారు. ఆదివారం నాడు చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో రైల్వే స్టేషన్‌లో సమస్యలను పరిశీలించారు.ఈ సందర్భంగా శివ నారాయణ మాట్లాడుతూ జమ్మలమడుగులోని రైల్వేస్టేషన్‌లో సమస్యలు తిష్ట వేశాయి అని తెలిపారు. ప్రజలకు త్రాగునీరు,టాయిలెట్ సౌకర్యం లేవని అన్నారు.ప్రధాన సమస్యలైన రెండూ లేకపోవడంతో రైల్వే ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు అన్నారు.జమ్మలమడుగు స్టేషన్ మీదుగా తిరుపతి టు గుంటూరు,ధర్మవరం టు మచిలీపట్నం,నంద్యాల డెమో సర్వీసులు జమ్మలమడుగు మీదుగా రైళ్లు తిరుగుతూ వున్నాయని అన్నారు.ఈ రైళ్లు ఉదయం,రాత్రి సమయాలలో రన్ అవుతూ వున్నాయని అన్నారు. నిత్యం వందల మంది ప్రజలు రైలులో ఈ వైపు ప్రయాణిస్తున్నారు అన్నారు. ప్రజలు తరగడానికి కొళాయిలు లేవని, టాయిలెట్లు డోర్లు పగిలిపోయాయని అన్నారు.స్టేషన్‌లో కూడా వర్షం వస్తే కారుతుంది అన్నారు. స్టేషన్ మాస్టర్ గది కూడా పై కప్పు పెచ్చులు ఉడిపోయాయని అన్నారు. ఉన్నతాధికారులు జమ్మలమడుగు రైల్వే స్టేషన్ మీదా దృష్టి సారించింది సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నామని అన్నారు. సమావేశంలో నారాయణ, ముని, రాము, చంటి, సంజీవ రాయుడు పాల్గొన్నారు.

# చాపాడు బీజేపీ అధ్యక్షులుగా యల్. గోపాల్ రెడ్డి



చాపాడు మేజర్‌న్యూస్ : చాపాడు బీజేపీ మండల అధ్యక్షుల ఎన్నిక సమావేశం ఆదివారం అల్లాడుపల్లి దేవలాలులోని పశుపుల ఫంక్షన్ హాలు నందు జరిగినది, ఈ సమావేశంలో మండల అధ్యక్షులను, మెంబర్లను ఎన్నుకోవడం జరిగింది. బీజేపీ మండల అధ్యక్షులుగా కేతవరం గ్రామానికి చెందిన లింగందీన్నే గోపాల్ రెడ్డిని ఎన్నుకోవడం జరిగింది. గోపాల్ రెడ్డిని బీజేపీ మాజీ జిల్లా అధ్యక్షులు పుప్పాల శ్రీనాథ్ రెడ్డి, మండల ఎన్నికల అధికారి ఆరవేటి హరికృష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు భాస్కర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు బీరం సుబ్బారెడ్డి, యువ మోర్చా అధ్యక్షులు బొమ్మన విజయ్‌ల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది. చాపాడు మండల అధ్యక్షులుగా గోపాల్ రెడ్డితో పాటు మరో 25 మంది క్రియాశీలక సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## జంతువధను నివారించలేరా.!

(మొదటి పేజీ తరువాయి)

వధిస్తుంటే షాపు యజమానులపై అధికారులు చర్యలు తీసుకోకపోవడం పట్ల అధి కారులు ఉన్నారా లేరా అని పలువురు అధికారులను విమర్శిస్తున్నారు. మాంసం దుకాణంచుట్టుపక్కల నివాసంఉన్న వారు ఆదివారము వచ్చి నదంటే మాంసందుకాణం యజమాని విచ్చలవిడిగా మూగ జంతువులను తన షాప్ ముందు బహిరంగ ప్రదేశంలో వధించడంతో ఆ దుర్వాసనకు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఇప్పటికైనా మునిసిపల్ అధికారులు చొరవ తీసుకొని బహిరంగ ప్రదేశంలో కాకుండా తెర వెనుక మూగజీవాలను వధించు కొనివారి వ్యాపారాలు నిర్వహించు కొనేలా చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుకుంటున్నారు.

# మానవత సేవలు వెలకట్టలేనివి




పులివెందుల, మేజర్‌న్యూస్ : పులివెందుల మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ నెలవారి సమావేశం 27వ తేదీ ఆదివారం ఉదయం 8 గంటలకు మానవతా సంస్థ అధ్యక్షులు జయరాజు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిథులుగా బి గురు ప్రసాద్ ఏ ఎస్ డబ్ల్యూ ఓ ప్రొద్దుటూరు వారు, మరియు శ్రీ ఏ రామచంద్రారెడ్డి రిటైర్డ్ లెక్చరర్ డిగ్రీ కళాశాల వారు పాల్గొన్నారు. ముఖ్య అతిథులు మాట్లాడుతూ సంస్థ సమర్థవంతంగా పనిచేయాలంటే సభ్యుల పూర్తి సహాయ సహకారాలు అవసరమన్నారు. వారి చేతుల మీదుగా రెండు కాళ్లు కోల్పోయిన శామ్యూల్ క్రిస్టియన్ లైన్ వ్యక్తికి వైద్య నిమిత్తమై ఆర్థిక సహాయమును వారి సతీమణికి 7వేల రూపాయలు అందజేయడం జరిగింది. మానవతా చైర్మన్ డి,వి కొండారెడ్డి సెక్రెటరీ గంగిరెడ్డి , కోశాధికారి శ్రీ హరి చంద్రారెడ్డి సంస్థ చేపట్టిన కార్యక్రమాలను చేపట్టవలసిన కార్యక్రమాలను వివరించడం జరిగింది.ఈ సమావేశానికి హాజరైన సభ్యులకు డి సదాశివ రెడ్డి రిటైర్డ్ హెడ్మాస్టర్ అల్పాహారము ఏర్పాటు చేశారు. చంద్రశేఖర్ రెడ్డి సభ్యులకు సహాయ సహకారాలు అందించిన వ్యక్తులకు ధన్యవాదములు తెలియజేశారు. జాతీయ జాతీయగీతంతో సమావేశం ముగించడమైనది.

# నడిరోడ్డులో నిరసన వ్యక్తం చేసిన మహిళ




పులివెందుల, మేజర్ న్యూస్ : పులివెందుల పట్టణ పరిధిలోని పుల్లారెడ్డి హాస్పిటల్ సమీపాన ఒక మహిళ నాకు న్యాయం చేయండి అంటూ నడిరోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేయడం జరుగుతుంది. వివరాల్లోకి వెళితే తమఅన్నదమ్ములు, అధికారులు, బ్యాంకు ఉద్యోగులు, మోసం చేశారు అంటూ ఆవేదన చెందుతూ నిరసన వ్యక్తం చేస్తూ నాకు న్యాయం చేయండి అని ఉదయం నుండి తిండి తిప్పలు లేకుండా సాయంకాలం అవుతున్నప్పటికీ రోడ్డుపై వెళుతున్న పాదాచారులకు వాహనదారులకు ఆమె ఆవేదన తెలియజేస్తూ మానవతా దృక్పథంతో ఎవరైనా సహాయం అందిస్తారని ఆమె ఎదురుచూస్తోంది.

# త్రాగు నీటి పైపులైన్‌కు మరమ్మతులు



పెండ్లిమర్రి మేజర్‌న్యూస్ : పెండ్లిమర్రి మండలం చెర్లోపల్లి గ్రామ పంచాయితీ ద్వారకా నగర్ గ్రామం నందు త్రాగు నీటి పైపులైన్ లో వేస్ట్ రావడంలో త్రాగు నీటి సమస్య ఏర్పడినది ఈ విషయంపై స్పందించిన పంచాయితీ సర్పంచ్ ఎస్పీ గంగిరెడ్డి గ్రామంలో పైపులైన్ మరమ్మతులు చేసేందుకు సిబ్బంది అక్కడికి చేరుకొని అందులో పైపులైన్ ఓపెన్ చేసి వేస్ట్ పైపుల నిండా ఏర్పడి వేస్ట్ తొలగించి అక్కడ కొత్త పైపు ఏర్పాటు చేయించారు.

# ఎంపీడీవో పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించండి

అంబేద్కర్ సేన రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ డిమాండ్,



పోరుమామిళ్ల మేజర్‌న్యూస్: అన్నమయ్య జిల్లా గాలివీడు ఎంపీడీవో జవహర్ బాబు ను కార్యాలయంలోనే అతని గొంతు పై పిడుగులు గుద్ది కాలితో తన్ని దౌర్జన్యం చేసిన వారిని వెంటనే అరెస్టు చేసి శిక్షించాలని కోరడమైనది అంబేద్కర్ సేన రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ముత్యాల ప్రసాద్ రావు డిమాండ్ చేశారు. ప్రభుత్వ అధికారుల పైన దౌర్జన్యం చేయడం సరికాదని అలాంటి వారిపై వెంటనే కేసు నమోదు చేసి శిక్షించాలన్నారు. దళిత ఎంపీడీవో జవహర్ బాబు కు అన్ని విధాలుగా ప్రభుత్వ ఉన్నతాధికారులు సహాయ సహకారాలు అందించాలని, ఎంపీడీవోను పరామర్శించడానికి వచ్చిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు ధన్యవాదాలు తెలియజేశారు.ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠినమైన ఆదేశాలు ఇవ్వాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సేన జిల్లా కోఆర్డినేటర్ జి శ్రీనివాసులు, మండల కన్వీనర్ జక్కుల కిరణ్ తదితరులు పాల్గొన్నారు. %అన్నమయ్య జిల్లా గాలివీడు ఎంపీడీవో జవహర్ బాబు ను కార్యాలయంలోనే అతని గొంతు పై పిడుగులు గుద్ది కాలితో తన్ని దౌర్జన్యం చేసిన వారిని వెంటనే అరెస్టు చేసి శిక్షించాలని కోరడమైనది అంబేద్కర్ సేన రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ముత్యాల ప్రసాద్ రావు డిమాండ్ చేశారు. ప్రభుత్వ అధికారుల పైన దౌర్జన్యం చేయడం సరికాదని అలాంటి వారిపై వెంటనే కేసు నమోదు చేసి శిక్షించాలన్నారు. దళిత ఎంపీడీవో జవహర్ బాబు కు అన్ని విధాలుగా ప్రభుత్వ ఉన్నతాధికారులు సహాయ సహకారాలు అందించాలని, ఎంపీడీవోను పరామర్శించడానికి వచ్చిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు ధన్యవాదాలు తెలియజేశారు.ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠినమైన ఆదేశాలు ఇవ్వాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సేన జిల్లా కోఆర్డినేటర్ జి శ్రీనివాసులు, మండల కన్వీనర్ జక్కుల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 31న పింఛన్ల పంపిణీ

ముద్దనూరు, మేజర్‌న్యూస్: 2025వ సంవత్సరం జనవరి 1న పంపిణీ చేయాల్సిన పింఛన్లను, ఈనెల 31వ తేదీన నే పంపిణీ చేయడం జరుగుతుందని ముద్దనూరు ఎంపీడీవో ముకుంద రెడ్డి తెలిపారు. పింఛన్లు పొందే లబ్ధిదారులు ఈనెల 31న వారి గ్రామాలలోని ఇళ్ల వద్ద అందుబాటులో ఉండాలని ఎంపీడీవో కోరారు. మండలంలో మొత్తం 5231 మంది లబ్ధిదారులకు పింఛన్లను ఇవ్వడం జరుగుతుంది అని తెలిపారు.

## పెండింగ్ లో ఉన్న నాడు నేడు పనులను పూర్తి చేయాలి ఎస్ఎఫ్ఐ



బ్రహ్మంగారిమఠం, మేజర్‌న్యూస్: బ్రహ్మంగారిమఠం లోని ప్రభుత్వ పాఠశాలలో నాడు-నేడు పన్నులు భాగంగా ఆగిపోయిన భవనలను పూర్తి చేయాలని భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ)డిమాండ్ చేస్తున్నారు, ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఎద్దు రాహుల్ మాట్లాడుతూ. మం డలంలోని ఉన్న గ్రామాలలో నాడు-నేడు పనులలో భాగంగా ప్రభుత్వ పాఠశాలలు పూర్తిస్థాయిలో భవనం నిర్మించకుండా, మధ్యంత్రంగా ఆపడం జరిగింది, దీని వలన అక్కడ ఇటికలు, దిమ్మెలు,ఇసుక, కడ్డీలు, వంటివి నిలువ ఉండటం అక్కడ చదివే విద్యార్థులకు ఉపాధ్యాయులకు ప్రమాదం జరిగే అవకాశం ఉంది, ముఖ్యంగా బ్రహ్మంగారి మఠంలో బాలికల హైస్కూల్ సోమిరెడ్డిపల్లి ,పాపిరెడ్డిల్లి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఇబ్బంది కలిగించే విధంగా ఉందని, దీనికి అధికారుల, కాంట్రాక్టుల లోపం ఉందని కాబట్టి రాబోవు రోజుల్లో విద్యార్థులు పాఠశాల గదులు లేక ఇబ్బంది గురవుతారు,విద్యకు దూరమయ్యే అవకాశం ఉంది, కావున నాడు-నేడు పనులు పూర్తి చేయాలని,బ్రహ్మంగారిఠం పై ఎమ్మెల్యే అభివృద్ధి పరిచే విధంగా చూడాలని విద్యార్థులకు విద్యను అందించే విధంగా చూడాలని ఎస్ఎఫ్ఐగా కోరుతున్నాము, కాబట్టి వెంటనే మండలంలో ఉన్న పాఠశాల భవనాలను పూర్తి చేయాలని లేని పక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఆందోళన చేస్తామని తెలియజేస్తున్నారు.

# అంగన్వాడి పోస్టులకు దరఖాస్తు చేసుకోండి

తంబళ్లపల్లె డిసెంబర్ 29 మేజర్ న్యూస్ తంబళ్లపల్లె ఐసిడిఎస్ పరిధిలోని ఖాళీగా ఉన్న మినీ అంగన్వాడి కార్యకర్తలు, సహాయకురాలు పోస్టుల కు అర్హులైన అభ్యర్థులు జనవరి రెండో తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని సిడిపిఓ నాగవేణి విలేకరులకు తెలిపారు. అంగన్వాడి సహాయక పోస్టులకు తంబళ్లపల్లి మండలంలో అప్పమ్మగారి పల్లి (బిసిడి) మరి మాకులపల్లి (ఓసి) కొటాల(ఎస్సీ) గోపి దీన్నె (ఎస్సీ) దిగువ సుగాలి తాండ (ఎస్టి) ఉప్పులూరు వాండ్లపల్లి (ఓసి) మండెంవారిపల్లి (ఎస్సీ) మూలపల్లి (బీసీ ఏ) కురబల కోట మండలంలో నంది రెడ్డి గారి పల్లి (ఈ డబ్ల్యూ ఎస్) కమతంపల్లి (ఎస్సీ) చేనేత నగర్ (బిసిబి) పెద్దమండెం మండలం గుడిసివారిపల్లి (హెచ్‌హెచ్) కురబల కోట మండలం ఆర్సి కురవపల్లి మినీ అంగన్వాడి పోస్ట్ కు ఓసి అభ్య ర్థులు తమ దరఖాస్తులను 2025 జనవరి 2వ తేదీ లోపు పూర్తి వివరాలతో తంబళ్ల పల్లె ఐసిడిఎస్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

# నరేంద్ర మాదిగ జన్మదిన వేడుకలు

తంబళ్లపల్లె డిసెంబర్ 29 మేజర్‌న్యూస్ తంబళ్లపల్లె మండల కేంద్రం లో ఆదివారం ఎమ్మార్పీఎస్ తంబళ్లపల్లె ఇంచార్జ్ వేటా మల్లికార్జున ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి నరేంద్ర మాదిగ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. హరిత సర్కిల్లో నరేంద్ర చిత్రపటం ముందు భారీ కేక్ కట్ చేసి ఎమ్మార్పీఎస్, ఎం ఎస్ పి కార్యకర్తలకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నరేంద్ర అణగారిన వర్గాల ఉన్నతి, ఎస్సీ వర్గీకరణ సాధన కోసం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు కృష్ణ మాదిగ కుడి భుజమై నిరంతర పోరాటం చేశాడని భవిష్యత్తులో ఆయన మాదిగ జాతి అభ్యున్నతి కోసం కృషిచేసి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, ఎం ఎస్ పి యువసేన నాయకులు నవదీప్, కళ్యాణ్, శ్రీకాంత్, నరేష్, రమేష్, రెడ్డి మల్లు, మారప్ప, పెద్దన్న, ఉత్తన్న ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్ పి నాయకులు పాల్గొన్నారు.

# తాగునీటి కుళాయి గొడవ

## వ్యక్తి కాలు నరికిన వ్యక్తులు



తంబళ్లపల్లె డిసెంబర్ 29 మేజర్ న్యూస్ తాగునీటి కుళాయి వద్ద తాగునీటి కోసం మహిళలు గొడవపడి ఈ సంఘటన తో పురుషులు రంగ ప్రవేశం చేసి ఓ వ్యక్తిని కాలు నరికిన సంఘటన మండలం లోని గంగిరెడ్డిపల్లె లో వెలుగు చూసింది. మండలంలోని గంగిరెడ్డి పల్లెకు చెందిన శనివారం వీధిలోని నీటి కొళాయి వద్ద తాగునీటి కోసం గ్రామానికి చెందిన హసీనా, గంగిరెడ్డి కోడలు కవిత ఘర్షణ పడ్డారు. ఈ ఘర్షణ విషయం హసీనా నల్లచెరువులోని తన సోదరు లకు తెలియజేసింది. ఆదివారం ఉదయం హసీనా సోదరులు, కుటుంబ సభ్యులు గంగిరెడ్డిపల్లి గ్రామానికి వచ్చి ఇంట్లో ఉన్న గంగిరెడ్డి పై కొడవలితో దాడి చేశారు. తీవ్రంగా గాయపడిన గంగిరెడ్డిని హుటాహుటిన తంబళ్లపల్లె సామాజిక ఆరోగ్య కేంద్రానికి చికిత్స నిమిత్తం తరలించారు. ఈ విషయమై తంబళ్లపల్లె పోలీసులు అరుమంది పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# మాట నిలుపుకున్న వాయుపుత్ర మినరల్స్ అధినేత కౌలూరు రమణారెడ్డి

## అనంతరాజుపేట ఎస్టీ హాస్టల్‌కి ఫ్రిజ్ వితరణ





ఓబులవారిపల్లి మేజర్ న్యూస్: ప్రిన్సిపల్ హేమలత ఆహ్వాన మేరకు మంగంపేట వాయుపుత్ర మినరల్స్ అధినేత మంగంపేట సమీపం లోని అనంతరాజుపేట ఎస్టి హాస్టల్‌కి సందర్శించి ఇచ్చిన ప్రకారం పాలు పాల పదార్థాలు చెడిపోకుండా ఉంచుకునేందుకు రెండు రోజులకే 40000 రూపాయలు విలువ చేసే హయ్యర్ కంపెనీ ఫ్రిడ్జ్ ఫ్రిడ్జ్ ని హాస్టల్ యాజ మాన్యానికి అందజేసి మాట నిలుపుకున్నారు ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ హేమ లత మాట్లాడుతూ విద్యార్థుల సౌకర్యార్థమై స్వచ్ఛందంగా హాస్టల్ విద్యా ర్థుల అభ్యున్నతికి సౌకర్యతమై తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చి అది తక్కువ కాల వ్యవధిలోనే 40 వేల రూపాయలు విలువ చేసే ఫ్రిడ్జ్ అందజేయడం జరిగిందని ఇంకా హాస్టల్కు అవసరమైన ఇన్వర్టర్ కూడా అందిస్తామని తెలియజేయడం హర్షించదగ్గ విషయం అన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# చిత్త బాల్రెడ్డి పుట్టినరోజు వేడుకలు





కలసపాడు మేజర్ న్యూస్ : శ్రమ కృషి పట్టుదల తో దేన్నైనా సాధించవచ్చు. మనిషి జీవితంలో శ్రమ కృషి పట్టుదల ఉంటే దేనినైనా సాధించవచ్చని పాఠశాల కరస్పాండెంట్ చిత్త రాజశేఖర్ రెడ్డి తెలిపారు. ఆదివారం మండలంలోని స్థానిక సెయింట్ ఆంటోనీ ఇంగ్లీష్ పాఠశాల చైర్మన్ అయిన చిత్తా బాల్రెడ్డి. 75 వ సంవత్సర డైమండ్ జూబ్లీ వేడుకలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, , అలుపెరుగని కృషివలుడు, మా తండ్రి. ఆయన పట్టుదల, కృషితో, నేడు కలసపాడు మండలంలో కార్పొరేట్ స్థాయిలో పాఠశాల నిర్మించగలిగామని తెలిపారు. అలాగే మేము సైతం అంటూ కలసపాడు అభివృద్ధికి ఎంతో దోహదం చేసిన వ్యక్తి , మా నాన్నగారు అని అన్నారు . ఆయన జన్మదిన సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు చక్కటి విందును ఏర్పాటు చేశారు. ఈనాటి డైమండ్ జూబ్లీ వేడుకలు ముగిశాయి. కార్యక్రమంలో చిత్తా బ్రదర్స్ బంధుమిత్రులు విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు, పాఠశాల సిబ్బంది మండల రాజకీయ నాయకులు ఉపాధ్యాయ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# 31 రాత్రి 10 గంటలకు జీ తెలుగులో డబుల్ బోనంజా సరిగమ పార్టీకి వేళాయరా

కడప మేజర్ న్యూస్ : అనునిత్యం వినోదం పంచే కార్యక్రమాలతో తెలుగు ప్రేక్షకులను అలరిస్తున్న జీ తెలుగు మరిన్ని వినోదభరిత కార్యక్రమాలతో 2024 సంవత్సరానికి వీడ్కోలు చెబుతూనే, నూతన సంవత్సరానికి ఘనంగా స్వాగతం పలికేందుకు సిద్ధమైంది. ఇటీవల ఖమ్మంలో ఘనంగా జరిగిన 'సరిగమప పార్టీకి వేళాయెరా' కార్యక్రమాన్ని డిసెంబర్ 31, రాత్రి 10 గంటలకు ప్రసారం చేయనుంది. ఆసక్తికరమైన మార్పులు అదిరిపోయే ట్విసట్లతో సాగే సీరియల్స్ అందిస్తున్న జీ తెలుగు మరో ఆకట్టుకునే జనవరి 1వ తేదీ నుండి బుధవారం 8.30 చామంతి సీరియల్ నూతన సంవత్సరం కానుక అందిస్తుందన్నారు. ఈ వేదికపై ప్రతిభవంతులైన దివ్యాంగులను ప్రోత్సహించింది జీ తెలుగు 2024 సంవత్సరానికి ఘనమైన విడుదల పలుకు అభిమానులను కోలహారంతో సాగిన ఈ కార్యక్రమాన్ని మీరు మిస్ కాకుండా చూసేయండన్నారు. మరో ఆకట్టుఇటీవల ఖమ్మం వేదికగా జీ తెలుగు నిర్వహించిన న్యూ ఇయర్ స్పెషల్ ఈవెంట్ సరిగమప పార్టీకి వేళాయెరా కార్యక్రమాన్ని 2024 సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ ప్రసారం చేస్తోంది. యాంకర్ రవి, లాస్య వ్యాఖ్యాతలుగా వ్యవహరించిన ఈ కార్యక్రమంలో సరిగమప గాయనీగాయకులు జీ తెలుగు సీరియల్ నటీనటులతో పోటీపడ్డారు. 2024 సంవత్సరానికి ఘనమైన వీడ్కోలు పలుకుతూ అభిమానుల కోలాహలంతో సాగిన ఈ కార్యక్రమాన్ని మీరూ మిస్ కాకుండా చూసేయండి.

# సేవా కార్యక్రమాలలో శ్రీరామ రామాంజనేయులు ముందువరుసలో నిలవాలి






మదనపల్లెటౌన్, మేజర్‌న్యూస్ : యువత స్వచ్ఛం దంగా రక్తదానం చేయటం అభినందనీయమని మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్ బాషా అన్నారు. జనసేన పార్టీ నాయకులు శ్రీరామ రామాంజనేయులు అధ్వర్యంలో ఆదివారం జిల్లా రక్త దాన శిబిరం ఏర్పాటు చేశారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మె ల్యే జహా మాట్లాడుతూ రెండు రోజుల క్రితం రక్తం అవసరమై రక్తదాన కేంద్రానికి విచ్చేసిన జనసేన నాయకుడు రామాంజ నేయులు రక్తనిల్వలు తక్కువగా వున్నట్లు తెలుసుకుని రక్తదాన శిబిరం ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. ఆసుపత్రికి వచ్చే రోగులు చాలమంది రక్తంలేక ఇబ్బందులు వడుతున్నారన్నారు. అలాంటి వారి కోసం యువత, విద్యార్థులు ముందుకు వచ్చి రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కౌన్సిలర్ గాంధీ,బెల్లె రెడ్డి కార్యకర్తలు, యువత పాల్గొన్నారు.

## ప్రకటన

అన్నమయ్య జిల్లా రామాపురం మండ లం సరస్వతి పల్లి గ్రామం సరస్వతిపల్లిలో వెలసిన శ్రీ భీమేశ్వరాలయం ( శివాలయం) ను దేవాదాయచట్టం 30/87ప్రకారం రిజి స్ట్రేషన్ మరియు పబ్లికేషన్ చేయుటకు ఏవైనా అభ్యంతరాలు వున్న యెడల ఈ ప్రక టన వెలువడిన 7రోజుల లోపు రాయచోటి లోని అన్నమయ్య జిల్లా దేవాదాయ అధికారి గారికి తెలియజేయగలరని దేవాదాయ ఇన్స్పెక్టర్ సి.శివయ్య ఒక ప్రకటనలో తెలిపారు.

## ప్రకటన

అన్నమయ్య జిల్లా, లక్కిరెడ్డి పల్లి మండ లం, కోనంపేట, B. యర్రగుడి గ్రామంలో వెలసిన శ్రీ ఓబులేశ్వర స్వామి దేవస్థానం (శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి)ను దేవాదాయ చట్టం 30/87 ప్రకారం రిజిస్ట్రేషన్ మరియు పబ్లి కేషన్ చేయుటకు ఏవైనా అభ్యంతరాలు వున్న యెడల ఈ ప్రకటన వెలువడిన 7 రోజుల లోపు రాయచోటిలోని అన్నమయ్య జిల్లా దేవాదాయ అధికారి గారికి తెలియ జేయ గలరని దేవాదాయ ఇన్స్పెక్టర్ సి. శివయ్య ఒక ప్రకటనలో తెలిపారు.

# అభివృద్ధి, సంక్షేమాన్ని గాలికొదిలేసిన కూటమి ప్రభుత్వం

**కరెంటు చార్జీల పేరుతో రూ.15వేల కోట్లు ప్రజలపై భారం ...గాలివీడు ఘటనను రాజకీయం చేయడం సబబు కాదు**

## రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి



మదనపల్లె,మేజర్ న్యూస్ : ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కుల రాజకీయాలు చేయడం సబబుగా లేదని, ప్రజలు ఇచ్చిన అధికారాన్ని అభివృద్ధికి ఉపయోగించాలే కానీ రాజకీయాలు చేయకూడదని రాజంపేట పార్లమెంట్ సభ్యులు ఎంపీ మిథున్ రెడ్డి పేర్కొన్నారు.ఆదివారం మదనపల్లెకు వచ్చిన ఎంపీ వైసీపీ సీనియర్ నాయకులు బాబ్ జాన్ ఇంట్లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మిథున్ రెడ్డి మాట్లాడుతూ గాలివీడులో జరిగిన చిన్నపాటి ఘర్షణను పెద్దదిగా చిత్రీకరించి,వైసీపి నాయకుడు సుదర్శన్ రెడ్డిపై అక్రమ కేసులు బనాయించి అవమాన కరంగా అరెస్టు చేయడం తగదన్నారు.ఎంపీడీవో జవహర్ బాబును పరామర్శించే పేరుతో రాయచోటి నియోజకవర్గంలోకి వచ్చిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కులాలను తీసుకొచ్చి, రెచ్చగొట్టే రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు. ఇదే పవన్ కళ్యాణ్ కాకినాడలో దళిత ప్రొఫెసరుపై, తిరుపతిలో దళిత ప్రొఫెసరును కూటమి నాయకులు దాడి చేసి కొట్టినప్పుడు, సొంత నియోజకవర్గం పిఠాపురంలో మహిళపై అత్యాచారం చేస్తే ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు. కూటమి నాయకులు ఎక్కడ ఏమి చేసినా కనీసం కేసు కూడా నమోదు చేయని పోలీసులు వైసీపీ నాయకులపై మాత్రం అక్రమ కేసులు బనాయిస్తున్నారని ఆరోపించారు. మదనపల్లె పట్టణంలో మెడికల్ కళాశాలని తీసుకొచ్చి అభివృద్ధి చేయాలని వైసిపి ప్రభుత్వం భావిస్తే,కూటమి ప్రభుత్వం మాత్రం మెడికల్ కాలేజీని ప్రైవేట్ పరం చేసి పేద విద్యార్థులకు తీవ్ర అన్యాయం చేయాలని చూస్తున్నారని,ఇది ఎంత మాత్రం క్షమించరాని నేరమన్నారు. ట్రస్ట్ ఆధీనంలో రూ.200 కోట్లకు పైచిలుకు ఆస్తులున్న బీటీ కాలేజీని యూనివర్సిటీ చేయాలని జీవో తీసుకొస్తే కూటమి ప్రభుత్వం రాగానే ఆ పనులను గాలికి వదిలేశారని తెలిపారు.వందేళ్ల సుదీర్ఘ చరిత్ర ఉన్న బీటీ కళాశాలను యూనివర్సిటీగా మార్చడం వల్ల మదనపల్లె ఎంతో అభివృద్ధి సాధిస్తుందన్నారు.ప్రతి ఇంటికి మంచినీరు ఇవ్వాలనే దృఢ సంకల్పంతో 50 శాతం కేంద్ర నిధులతో వాటర్ గ్రిడ్ పథకాన్ని తీసుకొస్తే అమలు చేయాల్సిన కూటమి ప్రభుత్వం దాన్ని రద్దు చేయడం వెనుక ఉన్న రాజకీయమేంటో చెప్పాలన్నారు. తాను కేంద్రంతో పోరాడి మదనపల్లెకు కేంద్రీయ విద్యాలయం తీసుకు రావడం జరిగిందని, కనీసం ఆ ప్రాజెక్టునైనా పరుగులు పెట్టించి త్వరగా పాఠాలను ప్రారంభించాలని కోరారు. ఎన్నికల ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలలో ఒక్క పెన్షన్ మినహా ఏ పథకాన్ని ప్రారంభిచకుండా ప్రజలను మోసం చేస్తున్నారన్నారు.పెన్షన్లకు నెలకు రూ. 1,250 కోట్లు చొప్పున ఆర్నెళ్లకు రూ.15 వేల కోట్లు ఖర్చు చేసిన ప్రభుత్వం ఆ రూ.15వేల కోట్లను కరెంటు ఛార్జీల పేరుతో ప్రజల వద్దే దండుకుంటోందని ఎండగట్టారు. సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ నరేష్ కుమార్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ మనూజరెడ్డి,మాజీ ఏపీ ఎండీసీ చైర్ పర్సన్ షమీమ్ అస్లామ్,వైకాపా రాజంపేట పార్లమెంటరీ ప్రధాన కార్యదర్శి లియాఖత్ ఆలీ,మున్సిపల్ వైస్ చైర్మన్లు జింకా వెంకటాచలపతి,నూర్ అజాం, సిటిఎం సర్పంచ్ ఆనంద పార్థసారథి, వైసీపీ నాయకులు బాబ్ జాన్,వెలుగు చంద్ర,ఖాజా, పోతబోలు సర్పంచ్ ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

# హిందూ సంస్కృతి,ఆలయాలను పరిరక్షించుకుందాం

**- విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ**



మదనపల్లెటౌన్, మేజర్న్యూస్ : హిందూ సంస్కృతి,ఆలయాల పరిరక్షణ కొరకు జనవరి 05,2025న విజయవాడలో విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహిం చ తలపెట్టిన హైందవ శంఖారావ సభకు తరలి రావాలని కోరుతూ ఆదివారం అన్నమయ్య జిల్లా,మదనపల్లి పట్టణంలో వీ.హెచ్.పి ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని బి.కొత్తకోట మండలం, బీరంగి పంచాయతీలోని బండెన్న స్వామి ఆలయ పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ పగడాల లక్ష్మీపతి స్వామి ప్రారంభించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లా డుతూ భారతదేశ సాంప్రదాయాలకు నిలయమన్నారు. అలాంటిది హిందూ ఆలయాలపై దాడులు జరుగుతుండడం దురదృష్టకరమన్నారు. కావున హిందూసంస్కృతి, ఆలయాల సంరక్షణ కొరకు హైందవ శంఖారవ సభ నిర్వహిస్తున్నా మన్నారు. ఈ సభకు దేశం నలుమూలల నుండి హిందూ పెద్దలు,ప్రముఖులు హాజరవుతా రన్నారు. కార్యక్రమంలో బండి బాలాజీ, బిజెపి నాయకులు బర్నేపల్లి రవికుమార్, జర్మన్ రాజు, భగవాన్, రామిరెడ్డిగారిపల్లి రమణారెడ్డి, పచ్చిపాల వసంత కుమార్, రేగడి ప్రసాద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వల్లూరు గ్రామంలో టిడిపి సభ్యత్వ కార్యక్రమం

**మండల టిడిపి అధ్యక్షుడు లేబాకనాగేశ్వర్ రెడ్డి**

వల్లూరు, మేజర్న్యూస్ : రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి, కమలాపురం శాసనసభ్యులు పుత్తా కృష్ణ చైతన్య రెడ్డిల ఆదేశాల మేరకు మండల పరిధిలోని వల్లూరు గ్రామం ఎస్సీ కాలనీ 4వ వార్డులో ఆదివారం తెలుగుదేశం పార్టీ సభ్యత్వ కార్యక్రమం నిర్వహించిన వల్లూరు మండల టిడిపి అధ్యక్షుడు లేబాక నాగేశ్వర రెడ్డి, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయం ఆదేశానుసారంగా, స్థానిక ఎమ్మెల్యే పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి ఆదేశాల మేరకు టిడిపి సభ్యత్వ కార్యక్రమం చేపట్టామని తెలిపారు, టిడిపి సభ్యత్వం చేసుకుంటే 5 లక్షల రూపాయలు ప్రమాద బీమా వర్తిస్తుందని అన్నారు, టీడీపీ సభ్యత్వ కార్డు ఉన్న వ్యక్తి మరణిస్తే చనిపోయిన రోజు అంత్యక్రియల కోసం పదివేల రూపాయలు ఇచ్చి కుటుంబంలోని వారికి మిగతా అమౌంట్ ఇవ్వడం జరుగుతుందన్నారు, టిడిపి నాయకులు మధుసూదన్ రెడ్డి, మాధవ రెడ్డి, కడప పార్లమెంట్ తెలుగు యువత సెక్రటరీ కొప్పల చిట్టిబాబు, మండల టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షుడు



మద్దూరి సురేష్, టిడిపి నాయకులు సుమన్, ఐటీడీపీ రాఘవరెడ్డి, భార్గవ్, సునీల్ గ్రామంలోని ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# జాతీయస్థాయిలో కడప జిల్లా విద్యార్థినికి గోల్డ్ మెడల్



కలసపాడు, మేజర్న్యూస్: ఉత్తరప్రదేశ్‌లోని లాక్నోలో అన్ని రాష్ట్రాల వారికి ఆర్చరీ జాతీయ స్థాయి పోటీలలో ఆంధ్రప్రదేశ్లోని కడప జిల్లా మదిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన విద్యార్థులు వారి సత్తా చాటారు.. వివరాల్లోకి వెళితే కడప జిల్లాకు చెందిన సునైన అండర్ 7 గర్ల్స్ లో ఆంధ్రప్రదేశ్ నుండి గోల్డ్ మెడల్ సాధించింది.అండర్ 7 బాయ్స్ నుండి సుషాన్ అనే విద్యార్థి బ్రాంజ్ మెడల్ సాధించినట్లు వారి తల్లిదండ్రులు రాజశేఖర్,సుజాత తెలిపారు. రాష్ట్రస్థాయి నుండి జాతీయస్థాయిలో తమ పిల్లలు గోల్డ్ మెడల్ సాధించడం గర్వంగా ఉందని వారన్నారు. నలుమూలల రాష్ట్రాల నుండి వచ్చిన విద్యార్థుల్లో ఆంధ్రప్రదేశ్ విద్యార్థులు మెడల్స్ సాధించడం రాష్ట్రానికే గర్వంగా ఉందని పలువురు అభినందిస్తున్నారు.

# నూతన వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించిన టిడిపి శ్రేణులు

వేముల, మేజర్న్యూస్: పులివెందుల నియోజకవర్గం వేముల మండలంలోనీ వేల్పుల గ్రామంలో పూజారి ప్రభాకర్ ఏర్పాటు చేసిన నూతన వాటర్ ప్లాంట్ ను టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పేర్ల పార్థసారధి రెడ్డి, తుంగభద్ర హై లెవెల్ కెనాల్ చైర్మన్ మారెడ్డి జోగి రెడ్డి, పేర్ల శేషా రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడుబ్రహ్మయ్యలు రిబ్బన్ కటింగ్ చేసి మోటార్లను ఆన్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ గ్రామ నాయకుడు రాగి పిండి సుధాకర్ రెడ్డి, రాగి పిండి హనుమంత్ రెడ్డి,పిండి శివ కేశవ రెడ్డి, లక్కీరెడ్డి అమర్ నాద్ రెడ్డి, లక్కిరెడ్డి రామ్మోహన్ రెడ్డి, లక్కిరెడ్డి వీరారెడ్డి,లక్కీరెడ్డి జయరామి రెడ్డి, వేల్పుల చెరువు చైర్మన్ రాగిపిండి శ్రీనివాసులు రెడ్డిలు అలాగే గ్రామంలోని ప్రజలు పాల్గొన్నారు.



# విజయవంతంగా ముగిసిన వైద్య శిబిరం

చింతకొమ్మదిన్నె, మేజర్న్యూస్ : చింతకొమ్మదిన్నె జిల్లా పరిషత్ హై స్కూల్ నందు శ్రీ వెంకటలక్ష్మి చాటబల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి అపూర్వ స్పందన లభించింది,ఆదివారం నాడు స్థానిక జడ్పీ హైస్కూల్ నందు కడప నగరంలోని శ్రీ శ్రీ హోలిస్టిక్ హాస్పిటల్ డాక్టర్లు డాక్టర్ నవీన్ అహ్మద్ మరియు డాక్టర్ షామిలి రెడ్డి లు వచ్చిన ప్రతి పేషెంట్ ను ఆప్యాయంగా పలకరించి పరీక్షించి అవసరమైన వారికి ఈసీజీ,2డి ఏకో,షుగర్ చెక్ అప్,రక్త పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు,ఈ కార్యక్రమంలో దాదాపు 100 మంది పైన పేషెంట్లు వచ్చినట్లు వారు తెలియజేశారు, ఈ సందర్భంగా వెంకటలక్ష్మి చారిటబుల్ ట్రస్ట్ ఆర్గనైజర్స్ కోన ఈశ్వర్ రెడ్డి మరియు సందల అమర్నాథ్ రెడ్డి మాట్లాడుతూ పిలవగానే ఇక్కడ ఉచిత వైద్య శిబిరం నిర్వహించేందుకు ముందుకు వచ్చిన డాక్టర్ నవీన్ అహ్మద్ కు మరియు షామిలి రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని ఇటువంటి భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు నిర్వహిస్తామని వారు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో స్థానికులు బుసిరెడ్డి ఈశ్వర్ రెడ్డి,గజ్జల వేణుగోపాల్ రెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు.